

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

పాలిచ్చే బర్రె వుండగా

దున్నపోతును తెచ్చుకుంటర ?



- పాలిచ్చే బర్రె వుండగా దున్నపోతును తెచ్చుకుంటర..?
- 'చల్లా'ను గెలిపిస్తే రైతుబంధు రూ.16 వేలు
- పరకాలలో కోర్టు తెస్తం..
- పరకాల ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పాలిచ్చే బర్రె వుండగా దున్నపోతును తెచ్చుకుంటరా? అని బీఆర్ఎస్ అధ్యక్షులు, సీఎం



కేసీఆర్ ప్రజలను ప్రశ్నించారు. శుక్రవారం హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ' ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ పాలిచ్చే బర్రెలాంటి బీఆర్ఎస్‌ను వదిలి దున్నపోతులాంటి కాంగ్రెస్‌ను గెలిపిస్తరా ? అని ప్రజలను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే

▸ మిగతా2లో...



కేసీఆర్ దోచుకున్న సొమ్మంతా..

▸ మెయిన్‌లో...

పేదలకు పంచుతాం

- ఈ ఎన్నికల్లో యుద్ధం బీఆర్ఎస్‌తోనే 6గ్యారంటీలపై తొలి సంతకం
- నర్సంపేట, వరంగల్ రోడ్‌షో కార్యక్రమంలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ

ఐదేండ్లు కండ్ల ముందే ఎవరుంటుండ్రో ఆలోచించాలే...

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

మనకు కాంగ్రెస్ పార్టీ ఏం చేయలే ప్రస్తుత అభ్యర్థి ఏమీ చేయలేప్రలోబాలు చూపుతాండ్లే కానీ గింత సాయం చేయాలని చూడలే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ మనం ఓటు వేసే ముందు ఐదేండ్లు మన కండ్ల ముందు ఏ నాయకుడు ఉంటాడని ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదూకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో శుక్రవారం మహాదేవ్‌పూర్ మండలం దుబ్బగుడెం, అన్నారం, సండ్రువల్లి, నాగేపల్లి, మద్దులపల్లి, పల్గుల, కుంట్లం, ఎంకపల్లి, కిష్టరావుపేట, బ్రమ్మణపల్లి, రాపెల్లికోట, పెద్దంపేట్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం కోసం ఆయా గ్రామాలకు వెళ్లిన పుట్ట మధూకర్‌కు గ్రామస్తులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటు వేసే ముందు ఆలోచన చేయకపోవడం మూలంగానే ఇన్నాండ్లు ఒకే కుటుంబం పరిపాలన చేస్తుందని,



ఇక్కడి ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి హైదరాబాద్‌లో ఉంటూ నెలనెలా లక్షలాది రూపాయల జీతం తీసుకుంటున్నారని విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంథని ప్రజలకు ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. ఓట్ల కోసం ప్రలోభాలకు గురి చేసేలా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మంథనిలో ఎమ్మెల్యే అభ్యర్థి ఫోటోతో కూడిన గోడ గడియారాల లోడ్ పట్టుబడిందన్నారు. గోడ గడియారాలు, చీరలు, డీజే బాక్స్‌లు, పైసలతో ఓట్లు కొనేందుకు చూస్తున్నారని, మన ఓట్లతో గెలిచి ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి ఒక్కరికి సాయం చేయనోళ్లు మళ్లీ ఓట్ల కోసం విచ్చలవిడిగా ఖర్చు

▸ మిగతా2లో...



- కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి
- కాంగ్రెస్ గెలిస్తే గోస తప్పదు
- కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి అద్భుతం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలోపాటు గ్రామాలన్నింటినీ అభివృద్ధి చేశానని అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించి మరోమారు అసెంబ్లీకి పంపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలను కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వావిలాల, మల్లంపల్లి, కొండాపురం, దర్దేపల్లి, ముత్తారం, వల్మిడి, మంచుప్పుల, విష్ణుపురం కాలనీ, చెన్నూర్, తీగారం, లక్ష్మీనారాయణపురం గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లికి ప్రజలు జన నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 60 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే సర్వజనులకు గోస తప్పదని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అద్భుతంగా తెలంగాణను అభివృద్ధి చేశారని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన గిరిజనులకు

▸ మిగతా2లో...

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - నర్మెట్ట/తరిగొప్పుల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సీపీఎం అభ్యర్థిని గెలిపించండని సీపీఐ(ఎం) జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండల కేంద్రంలో, హన్మంతపుర్, బొమ్మకుర్,కన్నెబోయిన గూడెం, వెల్దండ గ్రామాలలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ఇన్‌చార్జి భూక్యా చందునాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సభలలో మోకు కనకారెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేసిందని, మతతత్వ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న

▸ మిగతా2లో...







వరంగల్ తూర్పులో కాంగ్రెస్ గెలుపు ఖాయం

▸ 4లో...

రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌లో...

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ



కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న గ్యారెంటీనే లేదు

- గిరిజనేతరులకు పట్టాలు ఇప్పించేది బీఆర్ఎస్ పార్టీనే
- ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్
- సీతక్క చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడె నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు అడుగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే గ్యారెంటీనే లేదని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచినా కలిసి ఉంటారనే నమ్మకం గాని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో అనే గ్యారెంటీనే లేదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క ప్రచార ఆర్భాటం తప్ప ములుగుకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో విజయం సాధించగానే లిఫ్ట్



ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను తెప్పించి గంగారం కొత్తగూడ మండలాలను సస్యశ్యామలం చేస్తానని అన్నారు. కేవలం మూడు గంటల ద్వారా ఎకరం భూమి పారుతుందని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 24 గంటల

▸ మిగతా2లో...

కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమర్ సింగ్ తండా, వెంకటపురం, దుబ్బ తండా,కెవుల తండా గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యషస్వినిరెడ్డికి బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో యశస్వినిరెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం, కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయింది. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత



▸ మిగతా2లో...

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం నవంబర్ 18, 2023 www.navatelangana.com

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

చట్టసభల్లో ప్రాధాన్యత ఉండాలని లక్ష్యంతో ప్రతి తండాను, ఆవాస ప్రాంతాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోమారు కుట్ర చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు గుర్తించి 30న జరిగే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కులవృత్తులకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలిపారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివద్ధిని విస్మరించిందని, ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని, వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని బయట పెట్టాడని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వరద కాలువలను, రిజర్వాయర్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశామని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలు భవిష్యత్తును నిర్ణయిస్తాయని, మంచిని గుర్తించి అభివృద్ధి చేసే వారికే ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేయాలని కోరారు. ప్రజల పట్టుదలను చూస్తే లక్ష మెజారిటీతో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీ బందు దళిత బంధు డబ్బులు బెడ్ రూమ్లతోపాటు గహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు . డీడీలు చెల్లించిన యాదవులందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. చదువుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఉచిత పుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చామని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ నుండి ఉచితంగా లైసెన్సులు అందించామన్నారు రైతుల పంటలను కోతులు నష్టం చేస్తున్నాయని, కోతుల నివారణకు సత్వర చర్యలు చేపట్టి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో కోతులను అడవులకు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎన్నారై తిరుపతిరెడ్డి, 12 గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని కేసీఆర్ మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. గతంలో చెప్పిన దళితబంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజనబంధు మరోసారి ప్రజ లను మోసం చేయాలని చూస్తున్నాకరని అన్నారు. పక్క నియోజకవర్గానికి చెందిన బలరాంనాయక్‌ని కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత తనకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజ కవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ మాజీ అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్, తదిత రులు పాల్గొన్నారు.

కారెక్కిన ఇప్పలపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామస్తులు పలువురు కాంగ్రెస్, బిజెపి వీడి కారెక్కారు. వారిని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గులాబీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిపేస్టో, మంథని నియోజకవర్గంలో పుట్ట మదుకర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షణీయులై పార్టీలో చేరినట్లు కోడారి మల్లేష్,పోచంపల్లి పెద్ద మల్లయ్య, గౌరిశెట్టి నవీన్,ఎలవెని చింటు,కొత్తకొర్ల మహేష్, కోడారి ఓంకార్,కావటి కుమార్ తోపాటు పలువురు తెలిపారు. రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి,ఉపాధ్యక్షుడు కోడారి బాపు యాదవ్,పీఎసిఎస్ చైర్మన్ రామారావు, బండ రాజు,తొట్ల రమేష్,మండల,యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దున్నపోతును తెచ్చుకుంటర ?

'ధరణి'ని బంగాళాఖా తంలో విసిరేస్తామని ప్రకటించారని, ఈ విష యాన్ని ప్రజలు తీవ్రంగా ఆలోచించాలన్నారు. 'ధరణి' లేకపోతే రైతుబంధు డబ్బులు ఎట్లిస్తరని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దని, అభ్యర్థి గుణగణాలతోపాటు పార్టీల చరిత్రను చూడాలని, ఏ పార్టీ ఏం చేసిందో ఆలోచించి ఓటేయాలన్నారు. తెలంగాణ ప్రాం తానికి నష్టం చేసింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో 400 మం దిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపిందన్నారు. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నేను స్వయంగా ఆమరణ నిరాహారదీక్షకు దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. 2004లో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని, రాష్ట్రంలో, కేంద్రంలో అధికా రంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదన్నారు. రైతుబంధు ఇచ్చే బిఆర్ఎస్ కావాలా ? రైతుబంధు తీసేసే కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలన్నారు. మీ చేతిలో విలువైన ఓటు అనే ఆయుధముం దన్నారు. మన తలరాత మార్చేది ఓటేనన్నారు. దేశంలోనే రాష్ట్రం తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో వుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు 3 కోట్ల టన్నుల వడ్లు పండిస్తున్నామని, మరిన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తే 4 కోట్ల టన్నుల వడ్లు పండుతాయన్నారు. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి కరెంటు 3 గంటలిస్తే చాలంటు న్నారని, అలా చేస్తే రైతులు మళ్లీ 10 హెచ్‌పి మోటర్లు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో మోటార్లు కాలిపోవుడు, ట్రాన్స్‌ఫా ర్మర్లు కాలిపోవుడుండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 24 గంటల విద్యుత్తు సరఫరాతోపాటు గతంలో లాగా మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే పరిస్థితి లేదన్నారు. పరకాలలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రైతుబంధు రూ.16 వేలు వస్తుందన్నారు. ధర్మారెడ్డి మంచి మనిషని, ఎన్నడూ తన వ్యక్తిగత పనుల కోసం రాలేదని, సమస్యల పరిష్కారానికే వచ్చేవారన్నారు. సలివాగు అభివృద్ధితోపాటు పరకాల మున్సిపాల్టీ అభివృద్ధికి నిధుల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. పరకాల నుండి పొట్ట చేత పట్టు కొని ఒకనాడు బీవండికి పోయి బతికిన రోజులు న్నాయన్నారు. పరకాలలో కోర్టు ఏర్పాటు చేయా లని ధర్మారెడ్డి అడిగారని, ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసి పరకాలలో కోర్టును ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. పరకాల నియోజకవర్గంలో ఏం అభివృద్ధి కావా లంటే అది చేసుకుందామన్నారు. మీ భవిష్యత్తు మీ చేతిలోనే వుందన్నారు. ముస్లింమైనార్టీలు బీ ఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని గుర్తుంచుకోవాలని, ధర్మారెడ్డి మంచి మనిషి, ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు..
: బీఆర్ఎస్ అభ్యర్థి ధర్మారెడ్డి

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని, అలాంటి ఆ పార్టీ పథకాలకు ఏం గ్యారెంటీ ఇస్తుందని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ మరోమారు సీఎం అయితేనే రాష్ట్రం పదికాలాలపాటు బాగుంటుందన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలంటే కేసీఆర్ సీఎం కావాలని కోరారు. పరకాల నియోజకవర్గంలో సుమారు నాలుగైదు వేల కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చుకున్నామని, త్వరలో ప్రారంభోత్సవం వుందన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. మెగా టెక్స్‌టైల్స్ పార్క్ మరో 15 రోజుల్లో ప్రారంభం కానుందన్నారు. 11 వేల ఉద్యోగులు ఇక్కడ లభించే అవకాశముందని చెప్పారు. కోనాయమాకుల లిఫ్టును త్వరలోనే ప్రారంభించనున్నామని, తద్వారా 1,850 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. తనను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సభలో మంత్రి సత్యవతిరాథోడ్, వరంగల్ ఎంపి దయాకర్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజ్ సారయ్య, పరకాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ సోదా అనిత, ముద్దసాని సహోదర్‌రెడ్డి, ఎల్. కిషన్‌రావు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 4.45 గంటలకు పరకాలకు చేరుకున్న సీఎం కేసీఆర్19 నిమిషాలు ప్రసంగించి హెలికాప్టర్‌లో తిరుగుప్రయాణమయ్యారు.

కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న గ్యారెంటీనే లేదు

కరెంటు కావాలా 3 గంటల కరెంటు కావాలో ప్రజలే తేల్చుకోవాలని ఆమె అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బడే నాగజ్యోతిని గెలిపించి ములుగులో అభివద్ధి బాటలు వేసుకోవాలని సూచించారు. శుక్రవారం గుడి తండా తిమ్మాపురం గుండంపల్లిగూడెం మోకాళ్ళపల్లి ఎంచగూడెం సాదిరెడ్డిపల్లి పోగుల్లపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ 20 ఏళ్ల రాజకీయంలో ఉన్న సీతక్క తన అత్తగారి ఊరైన మొండ్రాయిగూడెం కి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. పలు రకాల హామీలు ఇస్తూ మభ్యపెడుతునారని, అసలు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని దుయ్యబట్టారు. 30న జరిగే ఓటింగ్లో పాల్గొని తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రోడ్డుకు చైర్మన్ వై సతీష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దివంగత మంత్రి చందులాల్ తనయుడు అజ్మీర ధరం సింగ్, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు పాల్గొన్నారు.



ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతా

గోవిందరావుపేట : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఫ్రూట్ ఫామ్, సోమల గడ్డ రంగాపూర్ బాలాజీ నగర్ సంద్రగూడెం పాపాయిపల్లి కోటగడ్డ గాంధీనగర్ తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సమావేశాలలో జ్యోతక్క మాట్లాడుతూ మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అభివద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత మన ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తనను గెలిపిస్తే గిరిజనేతర రైతులకు అసైన్డ్ భూములకు, పోడు భూములకు హక్కులు కల్పించే విధంగా చూస్తానని హామీనిచ్చారు. కాగా జ్యోతక్కకు ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగ ఉత్సవాలతో ఘన స్వాగతం పలికారు.

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించాలి : సీపీఐ(ఎం)

సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశాయని, తెలంగాణలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు అనేది కలగానే మిగిలిపోతుందని మతతత్వ బీజేపీకి స్థానం లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును చూస్తే ఆ ప్రభుత్వ పాలన మన కళ్ళకు అద్దం పడుతుందని అన్నారు. ప్రజలను మోసం చేసిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ఓటుతో దెబ్బ కొట్టాలని తెలిపారు. స్థానికుడు, కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు మోకు కనకారెడ్డి ని



భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.శుక్రవారం మోకు కనకారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి భూక్యా చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సభలలో ఆయన మాట్లాడారు.

తరిగొప్పుల: మతతత్వ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించి సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. తరిగొప్పుల నర్సాపూర్, అబ్దుల్ నాగారం గ్రామాలలో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి భూక్యా చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సభలలో ఆయన మాట్లాడారు. స్థానికుడు, కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు మోకు కనకారెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, మండల నాయకులు ప్రజ్ఞాపురం నర్సింహులు, అజ్మీరా సురేష్ నాయక్, చారి భూక్యా యాకన్న, కంతి ఆంజనేయులు, కళాకారులు, హమాలీ కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లు కండ్ల ముందే ఎవరుంటుండ్రో ఆలోచించాలే...

చేస్తున్నారని ఆయన వివరించారు. ఐదేండ్లలో ఏ పేదింటి ఆడబిడ్డ పెండ్లికో,పేదబిడ్డ చదువుకో సాయం చేశారా అని ఆలోచించాలన్నారు. అలాంటి నాయకులకు ఓట్లు వేస్తే మళ్లీ ఐదేండ్లు కనబడరని, కేవలం ఎన్నికల వస్తేనే ఓట్ల కోసం వస్తారే కానీ మన కష్టాలు, కన్నీళ్లు పట్టించుకోరన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని, అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికే అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ మేనీఫెస్టోలో పొందుపర్చిన పథకాలు ప్రతి ఇంటికి భరోసా ఇస్తాయన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా పేరుతో బీమా వర్తిస్తుందని, సౌభాగ్యలక్ష్మి పేరుతో ప్రతి గహిణీకి ఇంటి అవసరాలకు రూ.3వేలు, పింఛన్‌ల పెంపు, రైతుబందు పెట్టుబడిసాయం పెంపు, ఇలా ప్రతి పథకం ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. ఆరు గ్యారెంటీ లేని పథకాలతో కాంగ్రెస్ ఓట్ల కోసం



వస్తున్నారని, ఎమ్మెల్యే అభ్యర్థి తాము అదికారంలోకి వస్తే పథకాలు అమలు చేస్తామని చెప్తున్నారే కానీ తన సొంతంగా సాయం చేస్తానని మాత్రం చెప్పడం లేదన్నారు.ఇప్పటి వరకు ప్రజల కోసం ఏం చేసిండ్లో,మళ్లీ ఏం చేస్తరో చెప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాలతో పాటు తాను అనేక సేవలు అందించానని, రాబోయే రోజుల్లో సైతం మరిన్నిసేవలు అందిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో తన సేవలు అందని వ్యక్తి లేడని, ప్రభుత్వ సంక్షేమఫలాలు అందని గడప లేదన్నారు. ఈ సంక్షేమ పథకాలు ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ పాలన రావాలని అన్నారు. మండలంలో అనేక అభివద్ధి పనులు చేశామని, పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించామని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలతో తన సొంత పథకాలను అమలు చేస్తానన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో బిల్లులు మాయం చేసి పేదోడి సొంతింటి కలను విచ్చిన్నం చేశారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి పేదోడి సొంతింటి కలకు సాకారం చేస్తానన్నారు.రాష్ట్రంలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. అభివృద్దే లక్షంగా మేనిఫెస్టో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సీనియర్ మండల నాయకులు పెండ్యాల మనోహర్, అన్కారి ప్రకాష్,కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు,మాజీ దేవస్థానం చైర్మెన్ పోత వెంకటస్వామి,యూత్ మండల అధ్యక్షులు అలీంఖాన్, మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇంఛార్జి కేదారి గీత,మండల మహిళా అధ్యక్షురాలు ఒడేటి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

రాహుల్ రోడ్ షోకు భారీ జన స్పందన

నవతెలంగాణ-మట్టెవాడ



రాహుల్‌గాంధీ పాదయాత్ర విజయవంతం అయింది. శుక్రవారం మధ్యాహ్నం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రారంభమైన పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. రాహుల్ గాంధీని చూడడానికి నగరంలోని పలు డివిజన్లో నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడంతో వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మమైదాన్ వరకు వెళ్లే ప్రధాన రహదారి జనంతో కిక్కిరిసిపోయింది. చౌరస్తా నుండి పోచమ్మయ్యగాన్ వరకు కాలినడకన రాహుల్ గాంధీ పర్యటిస్తూ వెళ్తుంటే కాంగ్రెస్ వేణులు ఆయనను అనుసరిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేసుకుంటూ బయలుదేరారు రాహుల్ గాంధీకి రక్షణగా పోలీసులు రోఫ్ ను ఏర్పాటు చేసి రక్షణ చర్యలను చేపట్టారు రాహుల్ గాంధీ వెంట తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ఎమ్మెల్యే అభ్యర్థి కొండ సురేఖ ఉన్నారు. పోచం మైదాన్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్నర్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి కాంగ్రెస్ ఇవ్వబోయే జనాకర్షణ పథకాలను వివరించారు. అనంతరం పోచమ్మ మైదాన్ మీదుగా ఎంజీఎం కూడలి నుండి పశ్చిమ నియోజకవర్గానికి బయలుదేరి వెళ్లారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

నవతెలంగాణ-మట్టెవాడ



అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నిదానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదన్నారు. విద్యకొరకై అర్జించువాడు విద్యార్థి అవుతాడు విద్యార్థి అనే వాడు నిరంతరం చదువుతూ ఉండటం వలన ఏదో ఒక రకమైన కొత్త విషయాన్ని నేర్చుకుంటాడన్నారు. విద్యార్థికి కృషి, పట్టుదల, క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడం విద్యార్థికి ఉండవలసిన ప్రధాన లక్షణాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువును అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు విద్యార్థులు అన్నిరంగాల్లో సాంస్కృతిక కళారంగాల్లో రాజకీయాలలో రాణించాలన్నారు. క్రమశిక్షణతో, మంచి నడవడికతో కూడిన విద్యను అర్జిస్తూ అన్నిరంగాలలో ప్రావీణ్యతను సంపాదించుకోవాలని సూచించారు.

సమాజ మనుగడకు ప్రతీ ఓటు కీలకం

నవతెలంగాణ-వరంగల్



సమాజ మనుగడకు ప్రతీ ఒక్కరి ఓటు కీలకమని స్వీప్ నోడల్ అధికారి రాజేష్ అన్నారు. పట్టణ ప్రాంత ఓటర్ల నమోదుశాతం పెంచడమే ధ్యేయంగా వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ (తూర్పు)106-నియో జక వర్గ పరిధి లెనిన్‌నగర్ రంగశాయిపేట్, గిర్మా జీపేట, పుప్పాల గుట్ట స్లమ్ ప్రాంతాల్లోని ఓటర్లలో చైతన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజ నాలను, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై జరిగిన ర్యాలీలో స్వయం సహాయక మహిళ బందాల సభ్యురాళ్ల తో పాటు స్థానిక మహిళలను, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించారు.

ఎస్‌విఈఈపి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్-స్వీప్)- 2023 లో భాగంగా ఓటరు ప్రచార రథంలో ఉంచబడిన ఎలక్ట్రా నిక్ ఓటింగ్ మిషన్‌ల ద్వారా ఓటు వేయు విధానంతో పాటు వేయబడిన ఓటు నిర్ధారణ వంటి అంశాలపై స్థానిక ఓటర్లకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ రమేష్, సీ వో రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఈనెల 25లోగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ బాషా, అశ్వినీ తానాజీవాఖడే, కృష్ణవేణిలతో కలసి నోడల్ అధికారులతో సమాచార స్లిప్పుల పంపిణీ, హోమ్ ఓటింగ్ ప్రణాళిక, పోస్టల్ బాలట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్‌కొరకు సెక్టార్‌వారి గా రూట్‌ప్రణాళిక,ఎన్నికల సిబ్బందికి 2వ, 3వ విడత శిక్షణ, తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఇప్పటికే ఓటరు సమాచార స్లిప్పులను బూత్ లెవెల్ అధికారుల ద్వారా పంపిణీ ప్రారంభ మైనదని, ఓటరు సమాచార స్లిప్పులను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల పరిధిలోని 791 పోలింగ్ కేంద్రాల్లో కేంద్రం ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. హెూమ్ ఓటింగ్ షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు. హోమ్‌ఓటింగ్‌ను ఆరోపణలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సెక్టార్ అధికారులు, హోమ్ ఓటింగ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మార్గద ర్శకాల మేరకు జరిగేలా మానిటరింగ్ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించే వేదికల వద్ద, ఆర్ ఓ కార్యాలయం వద్ద, ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి వారు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. అత్యవసర సేవలో ఉన్న ఉద్యోగులకు రిటర్నింగ్ కార్యాలయాల వద్ద ఫెసిలిటేషన్ కేంద్రా న్నిఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్, యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, కౌంటింగ్ నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సెక్టార్‌వారిగా అనువైనపటిష్ఠ రూట్ ప్రణాళిక ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బందికి నియోజకవర్గాలస్థాయిలో 2వ, 3వ విడత శిక్షణలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఈఓ, ఆర్డీఓ వాసుచంద్ర, అడిషనల్ ఏ ఆర్ ఓ అనీశర్ రషీద్, తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల స్లిప్పుల పంపిణీ ఆకస్మిక తనిఖీ

ఓటర్ల సమాచార స్లీప్పులను వేగవంతంగా పంపిణీ చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ అయినవోలు మండలంలోని పున్నేలు,ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయిపేట ప్రాంతాల్లో ఆకస్మికంగా సందర్శించి ఇంటింటికి పంపిణీ చేస్తున్న ఓటర్ల సమాచార స్లిప్‌ల ప్రక్రియను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పున్నేలు, శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, దివ్యాంగులకు ర్యాంపులు పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కనీస సౌకర్యాలు ఉండేలా చేసుకోవాలన్నారు.

కలెక్టర్ వెంట జిడబ్ల్యుఎంసి కమిషనర్ కృష్ణారెడ్డి, డీఈ రవి కిరణ్, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో కాంగ్రెస్ పార్టీదే విజయం : కొండా సురేఖ

నవతెలంగాణ-మట్టెవాడ

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజల్లోకి బలంగా దూసుకు వెళ్తున్నాయని తూర్పులో విజయం కాంగ్రెస్ పార్టీ విజయం ఖరారు అయిపోయిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి కొండ సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాహుల్ గాంధీ తో కలిసి శుక్రవారం రోడ్ షోలో పాల్గొన్న ఆమె పోచమ్మ మైదాన్ కూడలిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ హస్తాన్ని వరంగల్ తూర్పు ప్రజలు అందుకోవాలని అనుకుంటున్నారనే విషయం రాహుల్ గాంధీ పాదయాత్రకు అశేషంగా తరలివచ్చిన జన సమూహాన్ని చూస్తేనే తెలిసిపోతుందన్నారు. 6 గ్యారంటీలతో ప్రజలకు భరోసాను ఇస్తామని, మహిళలకు 2500, పెన్షన్ 4000 గ్యాసు 500, రైతులకు రూ.15వేలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాల హామీలను సోనియా గాంధీ ఇచ్చారని సోనియా గాంధీ ఇచ్చిన హామీని నెరవేరుస్తారని విషయం తూర్పు ప్రజలకు తెలుసు అని మాట ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇచ్చిందని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని ఆగడాలు శతి మించిపోయాయని కబ్జాలు, సెటిల్మెంట్లు, కమిషన్లు, తప్ప ప్రజల కష్ట, నష్టాలు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఒక నియంతల వ్యవహరిస్తున్నారని, కష్టాలతో వచ్చిన ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజల బాధ వినే పరిస్థితిలో కూడా లేడని వేలకోట్ల అభివద్ధి చేశామని సంకలు కొట్టుకోవడం తప్ప చేసిన అభివద్ధి శూన్యం అని చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయమై తూర్పులో ప్రజలు నష్టపోయారన్నారు. తూర్పులో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆర్ గ్యారెంటీ.. కాంగ్రెస్‌కు ఏది గ్యారెంటీ : పెద్ది

నతెలంగాణ-నెక్కొండ

కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు మెసాలున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, అభ్యర్థులకే గ్యారంటీ లేదని, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం సీఎం కేసిఆర్ గ్యారంటీగా నిలుస్తారని నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక, సాయిరెడ్డిపల్లె, సూరిపల్లి, మహబూబ్‌నాయక్ తండా, పిట్టకాయల బోడుతండా, రెడ్లవాడ, అజ్మీరవంగ్యా తండా, గొట్లకొండ, అలంఖానిపేట, బొల్లికొండ, రెడ్యా నాయక్ తండా, తోపనపల్లి, వెంకటాపురం, అప్పల్‌రావుపేట గ్రామాలమీదుగా చేపట్టిన ర్యాలీ, ప్రచారంలో ప్రజలనుద్దేశించి పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు గత పాలకుల పనులు నేడు నా హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తించాలని, గ్రామ గ్రామాన సీసీరోడ్ల నిర్మాణం, మహిళా కమ్యూనిటి భవనాలు, రైతు పరిహారం చెక్కులు, సబ్సిడిపై యంత్రాలెన్నో అందించామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరయ్య, జెడ్పిటిసి సరోజనహరికిషన్, ఎంపీపీ రమేష్‌నాయక్, అబ్దుల్‌నభి, గంట దామోదర్‌రెడ్డి, జలగం సంపత్ రావు, మారం రాము, కొమ్ము రమేష్‌యాదవ్, గుంటుక సోమయ్య, కొమ్మారెడ్డిరవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎం.సుబ్బారావు, ఎస్.గీతాభాస్కర్,మాలోతు పూర్ణ,అరవింద్,శ్రీలత ప్రసాద్, సరోజన, తులసీ, అనంతలక్ష్మీరవి,ఫకీర్,కుమార్, ఎంపీటీసీలు వినయ కుమారిశ్రీనివాసరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల అధికారుల పోలింగ్‌స్టేషన్ తనిఖీ



నవతెలంగాణ-నడికూడ

మండలకేంద్రంలోని పోలింగ్ స్టేషన్లను నడికూడ పిఎస్ నెంబర్ 33, 34, 35 అలాగే ధర్మారంలోని పిఎస్ నెంబర్ 68లను, చెక్‌పోస్ట్‌ను ఎలక్షన్స్ సెంట్రల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్‌ఎన్.గోపాలకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు సరిగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండి అభద్రత భావం లేకుండా చూడడంతోపాటు ఎన్నికల నియమావళిని సరిగాపాటిస్తూ పోలింగ్ కేంద్రాలలో కచ్చితంగా మౌలిక సదుపాయాలను కల్పించేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ నాగరాజు, బిఎల్వోలు అనిత, సంపూర్ణ, కళావతి, అనిత పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

- రూ.14.50 లక్షల గంజాయి స్వాధీనం - ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-కాజీపేట



అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 58 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ డేవిడ్‌రాజ్ తెలిపారు. శుక్రవారం మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, జీఆర్పి, ఆర్పిఎఫ్, ఖాజీపేట, మడికొండ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండ సెంటర్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు బ్యాగులతో అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోతుండడంతో వెంబడించి పట్టుకుని వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా సుమారు రూ.14.50 లక్షల విలువైన 58 కిలోల ఎండు గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. అనంతరం వారిని విచారించగా ఒకరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రనికి చెందిన అల్తాప్‌అమీన్‌ఖాన్, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన తపన్ పాణిలుగా గుర్తించడం జరిగిందన్నారు.

సులభంగా డబ్బులు సంపాదించడానికి ప్రభుత్వ నిషేధిత ఎండుగంజాయి అక్రమ రవాణాకు పాల్పడు తున్నారని, వీరు ఇద్దరు ఒడిశా సరిహద్దు నుండి ఎండుగంజాయి కిలో రూ. 5వేలచొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలించి అక్కడ అవసరమైన వ్యక్తులకు కిలో గంజాయి రూ.25 వేలకు అమ్ముతూ అధికంగా లాభాలు ఆర్జించడానికి హైదరాబాద్ వెళ్లేందుకు కాజీపేట రైల్వే స్టేషన్‌లో రైలు దిగిబస్సులో హైదరాబాద్ వెళ్లడానికి కాజీపేట బస్‌స్టాప్ వద్దకు వెళ్లగా అక్కడ పో లీసులు ఉండడంతో ఆటోలో మడికొండ సెంటర్ వద్దకు వచ్చి బస్సు కొరకు వేచి చూస్తుండగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులను చూసి పారిపోవ డానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు వారిని వెంబడించిఅదుపులోకి తీసుకొని తనిఖీచేయగా గంజాయి లభించినట్లు తెలిపారు.

నిందితుల వద్ద దొరికిన గంజాయిని సీజ్‌చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ స మావేశంలో సిఐ వేణు, ఎస్సై రాజబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నేత అనిల్‌కుమార్ బీఆర్‌ఎస్‌లో చేరిక

హనుమకొండ చౌరస్తా :

సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి హయగ్రీవ చారి శిష్యుడు అనిల్ కుమార్ తెలంగాణ జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనిల్ తో పాటు 300 మంది ఆయన అనుచరులు బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి విజయ్ భాస్కర్ బిఆర్ఎస్ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం అలుపెరుగక పోరాటం చేసినప్పటికీ పార్టీ తనను గుర్తించక పోవడం బాధాకర మన్నారు. తనకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వని పార్టీని విడి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో దాస్యం వినయ్ భాస్కర్ గెలుపును ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీలో తాను తన అనుచరులతో చేరమని అన్నారు.

ఓటర్లు తమ ఓటుహక్కును విధిగా వినియోగించుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ రెవెన్యూకాలనీ, వడ్డేపల్లి పరిధిలో బీఎల్‌ఓలు ఓటర్లకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తుండగా ఆయాకాలనీల్లో కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లను వారి ఇళ్లవద్దకు వెళ్లి కలెక్టర్ శుక్రవారం కలిశారు. రెవెన్యూ కాలనీలో ఓటరు సంధ్యారాణి, సయ్యద్ మజహర్‌హుస్సేన్‌ల ఇళ్ల వద్దకు వెళ్లి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబంలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు ? ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తారు ? ప్రతి ఎన్నికల సమయంలో ఓటు వేస్తున్నారా ? ఓటరు లిస్ట్‌లో ఉన్న వివరాలు, ఓటరు స్లిప్ ఎప్పుడు అందించారనే వివరాలను సంధ్యారాణి, సయ్యద్ మజహర్ హుస్సేన్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయా ఏరియాలో ఉన్న ఓటర్ల వివరాలను బిఎల్‌ఓలు సైదా, మౌనిక, జ్యోతిలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఓటు స్లిప్పులను అందిస్తూ వారి సంతకాలను తీసుకుంటున్నట్లు బిఎల్వోలు కలెక్టర్‌కు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏవైనా ఫిర్యాదులు ఉంటే సివిజిల్ యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఓటర్లకు కలెక్టర్ సూచించారు.

ఈ నెల 30న జరగనున్న ఎన్నికలలో తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.తాను సీనియర్ సిటిజెన్ అని పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునే వీలుందా అని అధికారులను సయ్యద్ మజాహర్ హుస్సేన్ అడిగి తెలుసుకున్నారు. తన ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో బిఎల్‌వో ద్వారా తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పులను త్వరగా పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్.రమేష్, సివిల్ సప్లై అధికారి ఉమారాణి హనుమకొండ తహశీల్దార్ విజయకుమార్, కృష్ణ, షాజీద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశాను : అరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి



నిత్యం ప్రజలకు అందుబాటులోఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశానని వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 1, 2, 55వ డివిజన్‌ల పరిధి గుండ్లసింగారం, పెగడపల్లి, ముచ్చర్ల, పలివేల్పుల, ఎర్రగట్టుగుట్టకాలనీ, భీమారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు డబ్బుచప్పులతో కోలాటాలతో బతుకమ్మలతో మంగళహారతులతో రమేష్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరిరమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆపదలో ఓదారుస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుకునేది నేనేనని అన్నారు. వర్ధన్నపేటను అన్నిరంగాల్లో రూ.4354 కోట్లతో అభివృద్ధి చేయడమే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చానని తెలిపారు. ఒకప్పటి వర్ధన్నపేట ఎలా ఉన్నది ? ఇప్పుడున్న వర్ధన్నపేట నియోజకవర్గం ఎలా ఉందో ఒకసారి ప్రజలందరూ గమనించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళుతున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా దగ్గరుండి సేవ చేస్తున్నానన్నారు.

వర్ధన్నపేటలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న వ్యక్తికి హఠాత్తుగా ఎన్నికలు అనగానే నియోజకవర్గం గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో తాను పుట్టానని, పెరిగానని చెబుతున్న ఆయనకు మరి ఇన్ని రోజులు ప్రభుత్వ అధికారిగా ఉన్నప్పుడు సొంత నియోజకవర్గం ఎందుకు గుర్తుకురాలేదని విమర్శించారు. ఉన్నత పదవిలో ఉండి ఏ ఒక్కరోజు కూడా నియోజకవర్గాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అలాంటి వ్యక్తిని ఎన్నికల ముందువచ్చి నేను మీవాన్ని అంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదవి మీద యావ తప్ప ప్రజల మీద ప్రేమ లేని కాంగ్రెస్ అభ్యర్థిని వర్ధన్నపేట ప్రజలు ఆదరించరని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగరమేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి, కార్పొరేటర్లు రవి నాయక్, జక్కుల రజితశ్రీను, డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, కుమార్, రవీందర్, డివిజన్‌నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలపైనే మొదటి సంతకం

- కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్‌గుండురావు



నవతెలంగాణ-ధర్మసాగర్

రాష్ట్రంలో సోనియాగాంధీ నేతత్వంలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిరాగానే మొదటి క్యాబినెట్ సమావేశంలోనే సంతకం చేసి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు పేర్కొన్నారు. మండలంలోని మలక్ పల్లి, ధర్మపురం, కరుణాపురం, రాంపూర్, పెద్దపెండ్యాల గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దినేష్ గుండురావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభరాణి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి దినేష్ గుండురావు మాట్లాడుతూ 6 నెలల క్రితం జరిగిన కర్ణాటక సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు పథకాలను ప్రజలు ఆదరించి, కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన మెజార్టీతో ఓట్లు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మా ముఖ్యమంత్రి మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటల్లో పడి ఇప్పటికే రాష్ట్రం ఆగమవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన సింగపురం ఇందిరకి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సందర్భంగా కోరారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభరాణి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని బట్టి ఓడిపోతానని భయంతోనే ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేరలేదని ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌వైపు ప్రజలు ముగ్గు చూపుతున్నార న్నారు. ఇచ్చిన మాటకు సోనియాగాంధీ కట్టుబడి తెలంగాణ ఇచ్చారని, మాట తప్పిన ఘరానా మోసగాళ్లకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఓటమి భయంతో కడియం శ్రీహరి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను నియోజకవర్గంలోని అక్కాచెల్లెళ్లు అందరూ వింటున్నారన్నారు. నీ అహంకార మాటలకు వారు ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం మలకపల్లి సర్పంచ్ మంద ఎల్లమ్మ, ఎంపీటీసీ తాటికాయల రత్నం, మంద ఆరోగ్యంతోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు దాదాపు 100 మంది సభ్యులను కాంగ్రెస్ కండువాలు కపిం్ప పార్టీకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపుప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా యామిని, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దివాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, పార్టీ నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ఎన్నికల నిబంధనల మేరకు 347 బ్యాలెట్ యూనిట్లను అదనంగా కేటాయించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్స్, ఐఏఎస్ అధికారి రాజమణి, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా జనగామ నియోజకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్లను (ర్యాండమైజేషన్) కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్ఐసి



జాయింట్ డైరెకటర్ రాంప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉడుత రవి, రావెల రవి, విజయ్ భాస్కర్‌రెడ్డి, జె.ప్రకాష్, కలెక్టరేట్ ఎ.ఒ.రవీందర్, ఈడిఎం దుర్గారావు, తహశీల్దార్ మహిపాల్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి

నవతెలంగాణ-బచ్చన్నపేట



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రామ చంద్రపురం, కొన్నే, దబ గుంటపల్లి, లింగంపల్లి, మన్సాన్‌పల్లి, సాల్వాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట ప్రాంతాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి ద్వారానే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన వడగండ్ల రైతు బాధితులకు ఇంతవరకు ఒక పైసా కూడా ఇవ్వలేదని, రుణమాఫీ చేస్తామని, చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ద్వారానే రైతులకు లాభం చేకూరుతుందన్నారు. గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పటికీ కనబడుతుందన్నారు. వీరి వెంట నాయకులు నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్ రెడ్డి, జంగిడి విద్యనాథ్, కంచ రాములు, హరిబాబు, దాచేపల్లి రాజయ్య, గోలి బుచ్చిరాజు, దిడ్డిగ రమేష్, బొమ్మెన రాజయ్య, మోహన్ రెడ్డి, అట్ల నర్సిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడవసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్: ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా





పల్లెల్లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ

ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకొని హ్యాట్రిక్ కొట్టనున్నట్లు బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పుల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ మండలంలోని వడ్లకొండ, పెద్దపహాడ్, గోపరాజ్‌పల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గ్రామాలకు వెళున్న పల్లాకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. స్థానికులు ఎదురేగి స్వాగతం పలికారు. డప్పు వాయి ద్యాలు, పూలు చల్లుతూ ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా పల్లా వృద్ధులతో ముచ్చ టించారు. వారి సమస్యలు తెలుసుకుంటూ. ప్రత్యేక ప్రణాళిక ద్వారా వాటికి పరి ష్కారం చూపుతానని హామీ ఇస్తూ ముందుకు సాగు తున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వస్తున్నారు. ఈసందర్భంగా పుల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ అబద్ధపు మాటలు చెప్పి ఓట్లు అడిగేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ప్రజలు వారిని నమ్మడం లేదన్నారు. ఎవరొచ్చినా అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. కెసిఆర్ ప్రభు త్వంలోని అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి అధి కారం కట్టపెట్టేందుకు నిర్ణయించుకున్నారన్నారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట..

ఎమ్మెల్యే అభ్యర్థి కడియం, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళ ఆర్థికాభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిలు అన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల సమీపంలో భ్రమరాంబిక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన మహిళా ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతివల సంక్షేమానికి అత్యద్భుత పథకాలను ప్రవేశ పెట్టింన్నారు. కేసీఆర్ కిట్టు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్, ఆరోగ్య లక్ష్మి వంటి పథకాలు బిఅర్ఎస్ ప్రభుత్వం ప్రవేశా పెట్టిందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తూ ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటును బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య , జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి , ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ స్వరూపరాణి భూపాల్ రెడ్డి , భాగ్యలక్ష్మి, గణపతి మంగమ్మ యాదగిరి, నాగేందర్, రాజు, ఆంజనేయులు, శ్రీవారి, గంగధర్, ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షులు వీరాస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

గొల్ల, కురుమల సంక్షేమం ఆర్థికాభివృద్ధికి కృషి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గొల్ల, కురుమల



సంక్షేమం, ఆర్థికాభివృదిక్ది కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్ నందు లింగాలఘనపూర్ మండల కురుమ సంఘ ఆత్మీయ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పాల్గొన్ని మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కురుమలకు పెద్దపీట వేశారని గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన పోరాడ యోధుడు దొడ్డి కొమురయ్య తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మీరు ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య స్మారక భవనాన్ని నిర్మిస్తానన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కురుమల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్న దన్నారు. కమ్యూనిటీ హాల్ లను మంజూరు చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మండల కురుమ అధ్యక్షుడు చంద్రమౌళి, జీడికల్ దేవస్థానం చైర్మన్ మధు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, కోరవెల్లిదేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, గ్రామశాఖ అధ్యక్షులు వీరస్వామి కురుమ సంఘం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పల్లా అనుచరులు జాగ్రత్తగా మాట్లాడాలి : కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనుచరులు జాగ్రత్తగా మాట్లాడాలని, లేని పక్షంలో ప్రజల చేతుల్లో తగిన శిక్ష తప్పదని కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పిసిసి సభ్యులు వంగాల మల్లారెడ్డిలు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మీద జిల్లా పరిషత్ చైర్మెన్ పాగాల సంపత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడని, జనగామ నియోజకవర్గంలోని గ్రామాల పేర్లు కూడా తెలియని వ్యక్తిని బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిందని, పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూ కబ్జా కోరుడని ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి అర్ధనగ్న ప్రదర్శన చేసిన విషయాన్ని మరిచారా అని నిలదీశారు.

ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడె శ్రీనివాస్, నాయకులు బడికె కృష్ణ స్వామి,స ర్వర్, లుంబా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
మహబూబాబాద్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలి: అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత ప్రతిభ కనబరచాలని 100 శాతం నమోదు చేసి సత్తా చాటాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో భారత ఎన్నికల సంఘం మాదేశాల మేరకు ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమంను పురస్కరించుకొని చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమం లో భాగంగా యువతను ఉత్తేజపరిచేందుకు పలు క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొని యువత తో కబడ్డీ క్రీడలో పాల్గొని ఉత్తేజ పరిచారు. యువత క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో అంతకంటే ఓటు హక్కు వినియోగించుకోవడం భాధ్యత తో కూడుకున్నదన్నారు. సమాజ చైతన్యానికి, నవసమాజ పునర్నిర్మాణం కు ఓటు హక్కు వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికీ చెప్పాలని 100 శాతం ఓటుహక్కు వినియోగించుకునేలా యువత భాధ్యత తీసుకోవాలన్నారు. యువత తో ప్రజాస్వామ్యం విలువలను కాపాడతామని నిస్వార్థంగా ఈ మహాయజ్ఞంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఎన్నికల ప్రచార సామగ్రి పై చర్యలు: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ముందస్తు అనుమతులు పొందకుండా ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించినా, పంపిణీ చేసినా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక హెచ్చరించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా సర్టిఫికేషన్ అఫ్ మోనిటరింగ్ కమిటీ, తో పాటు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్, సోషల్ మీడియా అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎం.సి.ఎం.సి. కార్యకలాపాలు అడిగితెలుసుకున్నారు. కరపత్రాలు ముద్రించుటకు 5 అనుమతులు కు దరఖాస్తు చేసుకొని 2 అనుమతులు కు మాత్రమే ముద్రణ చేపట్టారని, 3 అనుమతులు ముద్రణ చేపట్ట వలసి ఉందని ఎం.సి.ఎం.సి.కన్వీనర్ డి.పి.ఆర్.ఓ. వివరించారు. అలాగే పెయిడ్ న్యూ స్ నమోదు కాలేదని తెలియజేసారు. అనుమతులు పొందకుండా కరపత్రాలు ముద్రిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ను పర్యవేక్షిస్తూ ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. కేసులు నమోదు చేయించాలని అధికారికి సూచించారు. సోషల్ మీడియా పనితీరును నోడల్ అధికారి సురేష్ ను అడిగి తెలుసుకున్నారు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సమన్వయంతో పనిచేయాలని సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని, జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎం.సి.ఎం.సి.కన్వీనర్ డి.పి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అధికారిణి జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ.నర్మద, సోషల్ మీడియా గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎమ్.సి. ఎం.సి. సెక్షన్ అధికారి ఫిరోజ్ పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ పై కేసు నమోదు: ఎస్సై రాణాప్రతాప్

నవతెలంగాణ-గూడూరు

మంత్రి సత్యవతి రాథోడ్‌పై కేసు నమోదు అయినట్లు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు ఎఫ్‌ఎస్‌టి టీం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ కొంగరగిద్ద గ్రామంలో మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ ప్రచార సరళిలో భాగంగా కొంగరదిద్ద గ్రామానికి వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా రూ.4వేలను హారతి పళ్లెంలో వేయడంతో ఎస్ఎస్‌టి టీం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఆరుగ్యారంటీలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని బాలాజీపేటలోని త్రిత్రితండాలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కోరం కనకయ్య చేతి గుర్తు పై ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పలు గ్రామాల నుండి వైఎస్ఆర్‌టిపి నాయకులు లక్కినేని సుధీర్ అధ్వర్యంలో వందల కుటుంబాలు స్థానిక వర్తక సంఘం భవనంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.

సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభ పనుల ఏర్పాట్లపై పరిశీలన

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ (బంగ్లా)లో ఈనెల 21న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కోసం ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. సభ ప్రాంగణం, హెలికాప్టర్ స్థలం, వాహనాలు పార్కింగ్, ప్రజలు కూర్చున్నందుకు తగిన ఏర్పాట్లను జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర్లు బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి లతో కలిసి పనులను సమీక్షించి పరిశీలించారు. . ఈకార్యక్రమంలో మరిపెడ సీఐ ఎల్. రాజు, ఎస్సై పవన్ కుమార్, మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జడ్పీటీసి తేజావత్ శారద రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ పానుగోతు రాం లాల్, మండల పార్టీ అధ్యక్షులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ వెంకన్న, పురుషోత్తమయగూడెం గ్రామ సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బుచ్చిరెడ్డి, మరిపెడ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ పానుగోత్ సుజాత వెంకన్న , పద్మశాలి సంఘ అధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్, కృష్ణ, యాదవ సంఘం అధ్యక్షులు రేఖ దర్గయ్య, కౌన్సిలర్స్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, మైనార్టీ టౌన్ అధ్యక్షులు లతీఫ్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు మక్బుద్, ఎస్‌కె హుస్సేన్, వస్రం, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కావాలా..? 24 గంటలు కరెంటు కావాలా తేల్చు కోవాల్సింది ప్రజలే..



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు హరిప్రియనాయక్

నవతెలంగాణ-గార్ల

రైతులకు సాగు నీరు అందించేందుకు 24 గంటలు ఉచిత విద్యుత్ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంటు ఇస్తారని కాంగ్రెస్ కావాలో..? 24 గంటలు కరెంటు కావాలో? తెల్చుకోవాల్సింది ప్రజలేనని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని మద్దివంచ, కొత్త తండా, పులి గట్టు తండా, రాంపురం, బుద్దారం, గండి, మర్రిగూడెం తదితర గ్రామాలలో బీఆర్ఎస్ అధ్వర్యంలో శుక్రవారం జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ తాను గతంలో ఏఎమ్మెల్యే చేపట్టని విధంగా మండలంలో పల్లె నిద్ర పాదయాత్ర చేసి అన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అన్ని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని చెప్పారు. రాంపురం, మద్దివంచ పంచా యతీలలో ఉన్న గ్రామాలకు ప్రధాన సమస్యగా ఉన్న చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన సైతం చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతుభీమా, రైతు బంధు ఇవ్వడంతో పాటు మరోసారి అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు రూ.5 లక్షల భీమా అందిస్తుందని చెప్పారు. అభివృద్ధికి డబ్బుతో కూడిన అహంకారానికి మధ్య జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ హామీలను నమ్మి ఓట్లు వేసి ప్రజలు మోస పోవద్దని కోరారు. అనంతరం మద్దివంచ గ్రామంలో సీపీఐ పార్టీకి చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే హరిప్రియా సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీ లో చేరారు. అయా గ్రామాలలో హరిప్రియా మహిళలు హారతులు పట్టి, పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందు, ఎంపిపి మూడ్ శివాజీ, ఎంపిటీసీ శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌లు భూక్య బుజ్జి, గుగులోత్ తారా బాయి, బి.శ్రీను, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగా వత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు ఎల్.ఉమేష్, పి.రాధా కృష్ణ, బి.మురళి, మీగడ శ్రీనివాస్, బి.హరిలాల్, లచ్చు, బి.బాలు, వెంకటేష్, వి.వెంకటేశ్వర్లు, ఎం.సురేష్, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, రాంపురం ఉప సర్పంచ్ యడపల్లి నవత తదితరులు ఉన్నారు.

అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీలను అమలు చేస్తాం: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళినాయక్

గ్రామాల్లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ- గూడూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాలలో విస్తృత పర్యటన ప్రచారాలు కొనసాగించారు. గుండెంగా, మదనాపురం గాజుల గట్టు, అయోధ్య పురం రాజనపల్లి , తీగల వేణి నాయకపల్లి, బొల్లపల్లి గ్రామాలలో ఉదయం నుండి రాత్రి వరకు ప్రచార సరళని కొనసాగించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో



ప్రజలు మురళి నాయక్ బ్రహ్మరథం పట్టారు ఈసందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు ఎన్నో మాయ మాటలు చెప్పి గత తొమ్మిది సంవత్సరాలు తెలంగాణ ప్రజల రక్తాన్ని పీల్చుకుతున్న కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గూడూరు మండల కేంద్రంలోని రిటైర్డ్ వైద్యులు రవీందర్ రెడ్డి మురళి నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈప్రచార సరళి లో ఆయా గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు, జిల్లా మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఎంను గెలిపించాలి

మండలంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సీపీఎం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయండని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు ప్రజలకు పిలుపిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు గత శాసనసభ కాలంలో స్పష్టంగా కనిపించిందని, ప్రజా సమస్యలు ప్రభుత్వ విధానాలు చర్చించాల్సిన వేదిక శాసనసభ అని, ప్రజా ప్రయోజనాలను కాపాడే వేదికగా ప్రజలకు భరోసానివ్వాల్సిన వేదిక గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభ వేదిక మీద ప్రజా సమస్యల చర్చ నామమాత్రంగా ఉన్నదని పేర్కొన్నారు. అధికార, ప్రతిపక్ష శాసనసభ్యులు పరస్పరం నిందారోపణలు, తిట్లకు వేదిక అయిందని, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్ తో సహా, శాసనసభ సమావేశాలే నామమాత్రమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల గురించి బాధ్యతాయుత చర్చలు లేవని కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల ప్రయోజనాల కోసం గొంతెత్తగలరని తెలిపారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడేది సీపీఎం పార్టీ అని అన్నారు. నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న సీపీఎంను గెలిపించాలని



కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, సిఐటియు మండల కార్యదర్శి వెంకన్న, కెవిపిఎస్ మండల కార్యదర్శి చంటి, రమేష్, మోహన్, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని బార్ల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే: ఎమ్మెల్యే అభ్యర్థి కనకయ్య

నవతెలంగాణ-గార్ల



ప్రత్యేక తెలం గాణ రా ష్ట్రం ఏర్పడితే ఇం టికొక ఉద్యోగం కల్పిస్తామని వాగ్దానం చేసిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అధికంగా మద్యంషాపు లకు టెండర్లు ఇచ్చి రాష్ట్రాన్ని బార్ల తెలంగాణగా మార్చారని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. మండలంలోని బాలాజీతండా, నగరం, శేరిపురం, మర్రిగూడెం, అంకన్న గూడెం, సీతంపేట తదితర గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యను గెలిపించాలని వడ్లమూడి దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కనకయ్య కు ఆ పార్టీ శ్రేణులు తమ గ్రామాలకు వచ్చిన సందర్భంగా గ్రామ గ్రామాన మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి హారతులు, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన ఎన్నికల సభలో కనకయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర సాధనకు 1200 మంది ఆత్మ బలిదానాలను చూసి చలించిన సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కెసిఆర్ పాలనలో రాష్ట్ర ఏర్పాటై నేటికి పదేళ్ళు గడిచినా మన రాతలు మాత్రం మారలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక లక్షల మంది నిరుద్యోగులు చనిపోతున్నా పట్టించుకోని సీఎం కేసీఆర్ మాత్రం తన ఇంట్లో ఐదుగురికి క్యాబినెట్ ఉద్యోగాలిచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం సీతంపేట, చవిటి తండ గ్రామాల నుండి పలువురు కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి, జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, సిపిఐ, వైఎస్ఆర్ టిపి, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, బి.సుజాత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, సర్పంచ్‌లు ఎ.బన్సీలాల్, జి.కుంతీ, వి.జానకీరాణి, ఎంపీటీసీలు మాళోత్ వెంకటలాల్, గుండె బోయిన నాగమణి, బట్టు నాగరాజు, నాయకులు కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, వెంకట్ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, బి.నాగేశ్వరరావు, పాషా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు : ఎంపీడీవో

నవతెలంగాణ -మహాముత్తారం

ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండల పరిధిలో ఉన్న టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రోజూ 30 మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సంవత్సరం నర్సరీ ఏర్పాటు కొరకు అన్ని గ్రామాలలో ఎర్ర మట్టి తెప్పించి ఎరువు కలిపి మిశ్రమాన్ని తయారు చేసి సిద్దంగా చూడాలని తెలియజేశారు. రిజెక్టెడ్ పేమెంట్ కొరకు కొత్త ఖాతా ప్రారంభించి నంబర్ తెప్పించాలని చెప్పారు. అలాగే కూలీలకు వెంటనే కూలీ



డబ్బులు చెల్లింపు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మోరె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్ పాలగొన్నారు.

పోలింగ్ కేంద్రాలను, చెక్ పోస్టును ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను,పెద్దవాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కేంద్రబలగాలతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలని అన్నారు. తాగునీరు,విద్యుత్, మరుగుదొడ్లు,ఫర్నిచర్ వంటి సౌకర్యాలు సరిగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఎస్సై శ్రీధర్ కు ఆదేశించారు. అనంతరం మండలకేంద్రం శివారులోని పెద్దవాగు వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టును తనిఖీ చేశారు. వెహికిల్ చెకింగ్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్నికల నియమాలను అందరూ పాటించాలన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలన్నా రు. ఎన్నికల నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షులు బానోతు దేవ సింగ్ అధ్యక్షతన శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట సిద్ధార్థ యోగ విద్యాలయం డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సహకారంతో జిల్లా స్థాయిలో మానవ జీవన విధానంలో ప్రకతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ములుగు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా ఈ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించగా ఈ ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి ఎం జయ శ్రీ జెడ్పిహెచ్ఎస్ వెంకటాపూర్, ద్వితీయ బహుమతి ఎం వేదాంతకష్ణ టిఎస్ఎంఎస్ బండారుపల్లి, తృతీయ బహుమతి బి వైష్ణవి (కేజీబీవీ కన్నాయిగూడెం) పొందారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పానిని, డిసిబి సెక్రెటరీ విజయమ్మ, ఏఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ములుగు జిల్లా అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య హాజరై బహుమతులను ప్రదానం చేశారు.

మండలంలో సీతక్క విస్తత ఎన్నికల పర్యటన

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేదు మండలంలో ములుగు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే ధనసరి అనసూయ సీతక్క విస్తతంగా పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వెంకటకష్ణ మాట్లాడుతూ శనివారం రేపు ఉదయం 06 గంటల నుండి గోవిందరావుపేట మండలంలోని మొట్ల గుడెం, ప్రాజెక్ట్ నగర్, తప్పమంచ, ముత్తాపూర్, పస్రా, మొద్దులగూడెం, గాంధీనగర్, కొటగడ్డ, ఎల్బి నగర్, రాంనగర్, దుంపెల్లిగూడెం, తాతయ్యపల్లి, గోవిందరావుపేట మరియు చల్వాయి గ్రామాల్లో ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి సీతక్క ఎన్నికల ప్రచార పర్యటన నిర్వహించనున్నారు. గోవిందరావుపేట మండలం నుండి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వెంకటకష్ణ కోరారు.

'భావితరాలకు అందించాలి'

నవతెలంగాణ-గణపురం

కాకతీయులు నిర్మించిన అద్భుత కట్టడాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భూపాలపల్లి ఏఆర్ అడిషనల్ ఎస్పి వేముల శ్రీనివాస్ అన్నారు. కార్తీక తొలి శుక్రవారం నాగుల చవితి, పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించిన ఆలయాలను రక్షించేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట ఏఆర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొంగల నగేష్ ఉన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా వెంకట స్వామి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా జక్కుల వెంకట స్వామిని శుక్రవారం నియమించినట్లు మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాజయ్య, ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, సర్పంచ్ రాజునాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, బానోతు కిషన్‌నాయక్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్‌కు వెంకట స్వామి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, జిల్లా యూత్ కార్యదర్శి రాహుల్, ఎస్సి సెల్ అధ్యక్షుడు మంథని రాజా సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-రేగొండ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మతి చెందిన సంఘటన శుక్రవారం రేగొండలో జరిగింది. పోలీసుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన రఘుసల బాబురావు కుమారుని వివాహానికి గురువారం మొగుళ్ళ పల్లి మండలానికి ఏర్టిగా వాహనంలో 8 మంది స్నేహితులు కలిసి వెళ్లారు. వివాహ వేడుకకు హాజరై తిరిగి రాత్రి పది గంటలకు గోరుకొత్తపల్లికి వస్తుండగా రేగొండ శివారులో మూలమలుపు వద్ద అదుపుతప్పి ఏర్టిగా వాహనం చెట్టుకు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గోరికొత్త పల్లి మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన పూజారి సునీత సదానంద%శీ%లకుమరుడు పవన్ కళ్యాణ్ (24)



టేకుమాట్ల మండలం సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన చింతల లావణ్య ఓదెలు పెద్ద కుమారుడు సాయి కిరణ్ (23)లు అక్కడికక్కడే మతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన నితిన్, బూర్గుమ్మల్ల గ్రామానికి చెందిన గిరి కత్తుల శరత్ లకు తీవ్ర గాయాలు కాగా ఎంజిఎంకు తరలించారు. మిగతా నలుగురికి స్వల్ప గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా వాహనంలో ఉన్న ఎనిమిది మంది పెళ్లి కొడుకుకు ఇంటర్, డిగ్రీ స్నేహితులని తెలిపారు. మతుడు పవన్ కళ్యాణ్ హనుమకొండలో డిగ్రీ చదువుతుండగా, చింతల సాయి కిరణ్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడని తెలిపారు. సంఘటన స్థలానికి రేగొండ ఎస్సై నానిగంటి శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బందితో చేరుకొని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. స్నేహితుని వివాహానికి వెళ్లి ఇద్దరి యువకులు మత్యువాత చెందడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది, చేతికందే కొడుకులు రోడ్డు ప్రమాదంలో మతి చెందడంతో రెండు కుటుంబాల్లో విచాద ఛాయలు అలుముకున్నాయి.ఈ సంఘటన రెండు గ్రామాల్లో పలువురిని కంటతడి పెట్టించింది.

అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వెల్నెస్ సెంటర్లను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య పరిశీలించారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సూచికల ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రం హాస్పిటల్స్, ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రవేట్ హాస్పిటల్ కి ధీటుగా ఉండాలనే ఉద్దేశంతో భారతదేశ వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా 2013లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 2018 నుండి ఎన్క్వాష్ కార్యక్రమం ఉధృతంగా జరుగుతోంది. ఇప్పటివరకు ములుగు జిల్లాలో ఏదిరా, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్క్వాష్లో సర్టిఫై అయింది. ములుగు జిల్లాలో ఆరోగ్య కేంద్రాలను ఇన్క్వాస్ సర్టిఫికెట్ కోసం ప్రపోజల్ పెట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఎం



ఎంహెచ్ఓ, డిక్యుఎంలను ఆదేశించారు. శుక్రవారం వెంకటాపూర్, ములుగు, గోవిందరావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జాకారం, మేడారం హెల్త్ వెల్నెస్ సెంటర్లను పరిశీలించారు. ఎంక్వస్ ప్రపోజల్‌కు సంబంధించి అన్ని విషయాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్స్‌కు ఎంఎల్‌హెచ్‌పిఎస్‌కి డిక్యుఎం డాక్టర్ భాను ప్రకాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ రాయినిగూడెం, డాక్టర్ శ్రీకాంత్ వెంకటాపూర్ డాక్టర్స్ గోవిందరావుపేట్ డిపిఓ సరిత, ఎంఎల్ హెచ్ పీస్ జాకారం, మేడారంలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ రాండమనేషన్ ప్రక్రియ పూర్తి చేసామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు.శుక్రవారం సమీకత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు అభినయ్ నందన్ అభస్తా, తో కలిసి సంబంధిత అధికారులతో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 275 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 130 పోలింగ్ కేంద్రాలు, ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని, వాటికి సిబ్బందిని కేటాయిస్తామని అన్నారు. భూపాలపల్లి రెవెన్యూ



జిల్లాలో మొత్తం 410 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్ అధికారి సహాయక ప్రిసిడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 20శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 522 మంది ప్రిసైడింగ్ అధికారులు, 521 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1067 మంది ఓపిఓ లు, పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ శామ్యూల్, డిఎఫ్ఓ అవినాష్, డిఆర్ఓ శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం : సవిన్ బన్సల్

నవతెలంగాణ- ములుగు



పోలింగ్ రోజున నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ములుగు అసెంబ్లీ నియోజక వర్గ కేంద్ర ఎన్నికలసాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రొ అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ లతో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారిణి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, స్టిల్ ఫోటోగ్రఫీ తదితరవాటిపై చర్యలు తీసు కోవాలన్నారు. తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, మైక్రోఅబ్సర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో కార్డెన్ సెర్చ్

హాజరైన డిఎస్పి రాములు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని చెంచు కాలనీలో శుక్రవారం రాత్రి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా భూపాలపల్లి డిఎస్పి రాములు హాజరయ్యారు. చెంచు కాలనీలో 50 ఇండ్లలో సోదాలు చేశారు. అనంతరం 50 వాహనాలను తీసుకువచ్చారు కాగితాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వేణు చందర్, ఎస్సై మచ్చ సాంబమూర్తి, చిట్యాల ఎస్ఐ రమేష్, మొగుళ్లపల్లి ఎస్సై శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబాస్తావురాలపై పోలీసుల దాడి

పలువురి పై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా పోలీసులు గుడుంబాస్తావరాలపై వరుస దాడులు నిర్వహిస్తున్నారు శుక్రవారం దాడుల్లో పలువురినీ పట్టుకోవడంతోపాటు వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. మండలంలోని చల్వాయి గ్రామంలో ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎల్లం సారమ్మ, కొండ శశికళ ప్రభుత్వ నిషేధిత గుడుంబా విక్రయిస్తూ పట్టుబడ్డారు. ఇదే క్రమం లో వాహనాలను కూడా తనిఖీ చేస్తుండగా బాలాజి నగర్ గ్రామానికి చెందిన నగవత్ ప్రవీణ్ ద్వి చక్ర వాహనం పై గుడుంబా సరఫరా చేస్తూ పట్టు బడటం జరిగింది. వాహనం ను సీజ్ చేసి ఆతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

నవతెలంగాణ-చిట్యాల

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు పరిచయం లేని వారు తమ ఫోన్లకు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పవద్దని తెలిపారు అనుమానస్పద వ్యక్తులు కనిపించిన వివరాలు సేకరించిన సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

సమయపాలన పాటించనీ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా కొన్ని సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు సమయపాలన లేకుండా ఇష్టం వచ్చినట్టు వస్తున్నారని అన్నారు. విద్యార్థులకు మంచినీటి సమస్య బాత్రూం లేక ఇబ్బందులు పడు తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు మందపల్లి స్వామి, కోయిల బాలేశ్వర్, కావిరి బైరేష్, పురి శివకుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

మంత్రిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ శుక్రవారం కలిశారు. మంచిర్యాల్లో మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పుట్ట మధూకర్ పలు విషయాలపై చర్చించారు.



మంథని నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోందని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడ్డదని అంతిమ విజయం మనదేనని భరోసా ఇచ్చారు.ఆయన వెంటా మండల రైతు సమితి అధ్యక్షుడు గొని శ్రీనివాసరావు,పిఏసిఎస్ చైర్మన్ చేప్యాల రామారావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

- కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ తోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ ఇచ్చిన పార్టీని ఆదరించాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని జూకల్ గ్రామంలో బీఎన్ఆర్ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ దేశాన్ని అభివృద్ధి పరిచిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనుగుణంగా ఎన్నో పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచినట్టు చెప్పారు. అవి అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధి చూసి ఆదరించాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఏం పేడు, వెల్లంపల్లి, బండపల్లి, కుందనపల్లి, గుమ్మడవెల్లి, దుబ్యాల, మండలో రిపల్లి, ఆరేపల్లి, రాఘవ రెడ్డి పేటలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న గండ్రకు మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓట్ల కొరకు గ్రామాలలోకి వచ్చే మాయదారి పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోకూడదన్నారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతంగా అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తున్నది అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తోందని అన్నారు. పనిచేసిన ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే ధరణి తీసుకొచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. ఎన్నికలలో బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ దయాకర్ రావు, భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి బస్వరాజు సారయ్య ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి కార్మికులకు అండగా గండ్ర

గణపురం : సింగరేణి కార్మికులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అండగా ఉన్నాడని జడ్పీ చైర్పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని 1000 క్వార్టర్స్ రామప్ప కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వెంకటరమణారెడ్డిని గెలిపించాలని, కార్మికులకు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : శైలజ

మల్హర్‌రావు : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్, మంథనిలో పుట్ట మధుకర్‌ను గెలిపించాలని కోరారు. శుక్రవారం మంథనిలోని ముత్యాలమ్మ వాడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న పథకాలు అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తీసుకొచ్చినట్లుగా తెలిపారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలే కాకుండా పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా పేదలకు చేయూతనిచ్చినట్టు తెలిపారు.

కేసీఆర్ పథకాలే గెలిపిస్తాయి :

ఏటూరు నాగారం ఐటిడిఏ : కేసీఆర్ పథకాలు ప్రజలకు భరోసాగా నిలిచాయని ఆ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీకోఆప్షన్ వలియాబీ, మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 5వ, 15వ వార్డుల్లో బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి స్వప్న చంద్రబాబు, మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలంలోని ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారం గ్రామ పంచాయతీ లో శుక్రవారం గాజ ఆశయ్య ఎర్రక్క ఇంటి వద్ద భోజనం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





సత్తన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజానాయకుడు ప్రజల మనిషి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, భూపాలపల్లి 22వ మున్సిపల్ కౌన్సిలర్ ముంజల రవీందర్ అభ్యర్థించారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చల్లూరి సమ్మయ్య, సాంబమూర్తి, మహేందర్, వేముల శ్రీకాంత్, సీపీఐ నాయకులు, సోత్కు ప్రవీణ్ కుమార్, సతీష్, నాయకులు పాల్గొన్నారు.

సీతక్క ప్రజల మనిషి ఆశీర్వదించండి : కాంగ్రెస్

నవతెలంగాణ- ములుగు

సీతక్క ప్రజల మనిషి పేదల కష్టాలు తెలిసిన మీ ఇంటి ఆడబిడ్డ అని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించండని మాజీ మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్(ఐతు) పిలుపునిచ్చారు. ములుగు మండలం లోని అంకన్నగూడెం, లాలయిగూడెం, జగ్గన్నగూడెం, సర్వాపూర్, పెగడపెల్లి, దుబ్బగూడెంరాయినిగూడెం, కొత్తూరు పంచాయతీలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ములుగు ఎమ్మెల్యే సీతక్కకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న అశోక్ (ఐతు) మాట్లాడారు. ఓట్లు రాగానే మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవాలనిచూస్తున్న బీఆర్ఎస్ నాయకులను నమ్మి మోసపోవద్దు అన్నారు. 10 యేండ్ల కేసీఆర్ పాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అధికారంలోకి రావడం ఖాయం

గోవిందరావుపేట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో పోశాల రాజకుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6గ్యారంటీ హామీలను వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 18సంవత్సరాలు నిండి పై చదువులు చదువుకునే మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు. 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తదితరవి కచ్చితంగా అమలుపరుస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకొనిరావాలని కోరారు. చల్వాయి ఎంపీటీసీ 1, గుండె బోయిన నాగలక్ష్మి, అనిల్ యాదవ్, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసార్ల రాంబాబు, బూత్ ఇంచార్జి దేవర పెల్లి మల్లారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు కందాల వెంకన్న, గ్రామ కార్యదర్శి గొల్ల పూడి సాంబశివరావు, సీనియర్ నాయకులు పెద్ద పురం మొగిలి, సాంబాలక్ష్మి ముద్దసాని సాయి,లూకాస్, జక్కీ ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సంబరాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

దేశ చరిత్రలో ఎన్నడు చూడని విధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్ డి శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు రూపొందించిన మేనిఫెస్టోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో అవినీతి పెరిగిందని వారు అన్నారు. త్యాగాలు చేయని కుటుంబానికి అధిక సంఖ్యలో పదవులు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర ఏర్పాటులో అమరులైన కుటుంబానికి ఒక్క పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,ఎస్సి సెల్ అధ్యక్షుడు మంథని రాజా సమ్మయ్య, సర్పంచ్ రాజు నాయక్,మేనం శ్రీనివాస్, రవి, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

- జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం

నవతెలంగాణ-రేగొండ

ఈనెల 21న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి హోం మంత్రి మహమూద్ అలీ హాజరు కానున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులందరూ తరలిరావాలని జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం పిలుపునిచ్చారు. శుక్రవారం చిట్యాల, రేగొండ మండలాలలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రహీం, యాకూబ్ పర్యటించి మైనార్టీలను కలిసి ఆయన మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా మైనార్టీల అభివృద్ధికి తోడ్పడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి మైనార్టీ లందరూ మరొకసారి గెలిపించాలని కోరారు. ఈనెల 21న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి హోం మంత్రి మహమ్మద్ అలీ హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి మైనార్టీలంతా తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం పత్రికను మైనార్టీలకు అందజేశారు. ఆయన వెంట మైనార్టీ జిల్లా అధ్యక్షులు కరీం, మైనార్టీ సేవా సమితి నాయకులు సాదిక్ ఆరిఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్వర్ పాల్గొన్నారు.



c m y k

సబండ వర్గాల సమన్యాయమే బీఆర్ఎస్ లక్ష్యం: కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ రాష్ట్రంలో సబండ వర్గాల ప్రజల సమన్యాయం కోసం సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారని కడియం ఫౌండేషన్ చైర్మన్ కావ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తండ్రి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ మహిళలకు కుంకుమ బొట్టు పెట్టుకుంటూ ఓట్లు అడిగారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదు అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, లింగాల సింధురెడ్డి ,భాగ్యలక్ష్మి, మల్లేశం, రాజు , ఆంజనేయులు, గంగధర్, వెంకటేష్, యాదగిరి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మద్యం దుకాణాలను ఎక్సైజ్ శాఖ అదనపు కమీషనర్ నాగేందర్ రావు శుక్రవారం డివిజన్ కేంద్రంలో తనిఖీ చేశారు. ఎన్నికల దష్ట్యా అక్రమంగా మద్యం పంపిణీ చేసిన, పరిమితికి మించి రవాణా చేస్తూ పట్టుబడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా మద్యం తరలిస్తున్నట్లు తెలిసినా సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయంలో సమావేశం జరిపి, సిబ్బందికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సీఐ భాస్కర్ రావు, ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఎటిఎం సేవలు పున:ప్రారంభం..

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని చౌరస్తాలో సెంట్రల్ బ్యాంక్ ఎటిఎం సేవలు పునః ప్రారంభించారు. గత మూడు సంవత్సరాల క్రితం నుండి ఏటీఎం పనిచేయకపోవడంతో ఇక్కడ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గుర య్యారు. అలాగే బ్యాంకు కస్టమర్లకు ఇచ్చిన ఏటీఎంలు ఫస్ట్ ట్రాన్సాక్షన్ సంబంధిత సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలోనే రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం ఉండగా ఇక్కడ వినియోగదారులు రఘునాథపల్లి మండలం కంచనపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి కి వెళ్లేవారని ఈ విషయాన్ని బ్యాంకు అధికారులకు పలుమార్లు తీసుకెళ్లగా శుక్రవారం మండల కేంద్రంలో బ్యాంకు పక్కన గల రూమ్ లో ఏటీఎం పునః ప్రారంభించారు. ఏటీఎం ప్రారంభం కావడంతో ఇక్కడ వినియోగదారులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

పారిశుధ్య కార్మికునికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



చిల్పూర్ మండలంలోని క్రిష్ణా జిగూడెం గ్రామపంచాయితీలో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న కిన్నెర సాయిలు అనారోగ్యంతో మరణించగా, బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన 63,64,65 బూత్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పుట్ట అంజనీ దేవి, రవీందర్ రెడ్డి, సాదం నర్సిం హులు, గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల రాజయ్య, మాజీ సర్పంచ్ సాదం వెంక టయ్య, ఎర్రబెల్లి చేరాలు, సాదం భీమయ్య సాదం రాజు, విష్ణు, మాజీ ఎంపిటిసి మారపాక ఇస్సాక్, కర్ర మల్లారెడ్డి, డా.బత్తిని వెంకట్రాజంలు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాలక్ష్యం: ఎమ్మెల్యే అభ్యర్థి కడియం



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాలక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం రాత్రి మండలం నెల్లుట్ల గ్రామము నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బి.అర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యం.ఎల్.సి కడియం శ్రీహరి కి గ్రామ ప్రజలు బతుకమ్మలతో, బోనాలులతో, డప్పుచప్పుళ్లతో, డీజే పాటలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బడుగు, బలహీణ వర్గాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఎన్నికలు వచ్చిన్నప్పుడు మాత్రమే గ్రామాలు గుర్తుకు వస్తాయని, ప్రచారానికి వచ్చిన ఆ నాయకులను ప్రజలే నిలదీయాలని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బి.అర్.ఎస్ పాలనపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని శ్రీ కడియం శ్రీహరి గారు కోరారు. మీరు ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీరు కోరిన పనులన్నింటినీ ఆరు నెలల్లో పూర్తి చేస్తానన్నారు. మరోసారి అవకాశం కల్పించి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీపీ జయశ్రీ, సర్పంచ్ స్వరూపా రాణి, గ్రామశాఖ అధ్యక్షులు వీరస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

తొర్రూర్‌లో జరిగే ముదిరాజ్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-దేవరుప్పుల



ఈనెల 20 వ తేదీన తొర్రూర్‌లో శ్రీనివాస గార్డెన్‌లో జరిగే ముదిరాజ్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు .మండల ముదిరాజ్ మహసభ మండలాధ్యక్షుడు నర్ర సోమశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకై ముదిరాజ్ మహసభ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముదిరాజ్‌ల మహసభ నియోజకవర్గ ఇంచార్జీ చిక్కుడు రాములు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుని పాలకుర్తి నియోజకవర్గం ముదిరాజ్‌లు సంపూర్ణ మద్దతు ప్రకటించి వారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు .ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ భిక్షపతి ముదిరాజ్, నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, ఎంపీటీసీ గొడుగు సుజాత మల్లికార్జున్ ,జిల్లా యూత్ కార్యదర్శి మామిండ్ల శోభన్ ,జిల్లా సొసైటీ డైరెక్టర్ మారబోయిన సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల కనకయ్య, మండల కేంద్ర సొసైటీ అధ్యక్షుడు బొందుగుల సోమయ్య ,కోల్కొండ అధ్యక్షులు చిక్కుడు ఎల్లయ్య,కడవెండి సొసైటి అధ్యక్షుడు కాశబోయిన మల్లేష్, మండల్ నాయకులు బొందుగుల యాదగిరి, బొజ్జం యాకయ్య ,తునికి అంజయ్య, కాశబోయిన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను ఓడించాలి.. బీఆర్ఎస్, బీజేపీలకు చరమగీతం పాడాలి

మాజీ ఐఏఎస్ అధికారి మురళి

నవతెలంగాణ-పాలకుర్తి

దేశంలో, రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో అవినీతి పాలనను బొంద పెట్టేందుకు ప్రజలు కంకణ బద్దులు కావాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ప్రజలకు పిలుపునిచ్చారు. జాగో తెలంగాణ యాత్రలో భాగంగా శుక్రవారం పాలకుర్తిలో నిర్వహించిన ఓటర్ల చైతన్య యాత్రలో భాగంగా మురళి మాట్లాడుతూ కెసిఆర్ అవినీతి నియంత్రత్వ దోపిడీ పాలనను ఓడించాలని కోరారు. 1200 మంది బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కుటుంబ పాలన రాజ్యమేలుతుందని విమర్శించారు. విద్య వైద్య రంగాలపై దష్టి పెట్టకపోవడంతో నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబంలోని విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య నందిస్తున్నారని, పేదలకు చాలీచాలని విద్య అందిస్తున్నారని తెలిపారు. లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేజీ టు పీజీ విద్యను విస్మరించారని, దళిత ముఖ్యమంత్రిని చేయకుండానే అడ్డుపడ్డాడని, మూడు ఎకరాల భూమి పేరుతో దళితులను మోసం చేశాడని విమర్శించారు. బిఆర్ఎస్ బిజెపిలను బుద్ధి చెప్పేందుకు ప్రజలు కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జడ్జి జస్టిస్ చంద్రకుమార్, పద్మజాషా, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, జాగో తెలంగాణ సమన్వయకర్త గోవర్ధన్, జాగో తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తపెల్లి రవి ,నిర్మల, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు స్వరూప ,శంకర్, వీరన్న, కల్పన, సౌజన్య ,సంధ్య, బాలు, గౌస్, రాములు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్తలు

పోలీసులు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-బయ్యారం



ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యం పరచడానికే పోలీసుల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు? ఎస్ఐ ఉపేందర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గురుమేళ్ళ, బాలాజీపేట, మోట్లతిమ్మాపురం గ్రామంలో సెంట్రల్ ఆర్మడు పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీస్ బలగాలను, ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని, మద్యం ,డబ్బు అక్రమ రవాణాను అరికట్టడానికి గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బూత్ అధికారుల సమావేశం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లతో శుక్రవారం మండల అధికారులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో ఓటరు అవగాహన, హెల్ప్ లైన్, దివ్యాంగుల కొరకు సక్ష్యం యాప్, సి విజిల్ అప్ ల యొక్క ఉపయోగాలను తెలియజేశారు.. అలాగే రెండు రోజులలో ఓటర్ స్లీప్ పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తాహశీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, అడిషనల్ సిడిపిఓ, సెక్టర్ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరను గెలిపించాలి



యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన -సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఇందిరని గెలుపించాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బస్వాగని అనిల్ గౌడ్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. శుక్రవారం మండలం పరిధిలోనీ సిరిపురం గ్రామం లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో స్థానిక ప్రజానీకానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారంలో ఉన్నప్పుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసినట్లే రానున్న రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను, అదేవిధంగా సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిటకొరు సంపత్ గ్రమశక అధ్యక్షుడు ఎంగలి సత్యనారాయణ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ గౌడ్ యువజన గ్రామశాఖ నిమ్మల కరుణాకర్ , సీనియర్స్ ఉపేందర్ సంజీవ, ఆంజనేయులు సమ్మయ్య, సుభాష్, అంజయ్య, రాజు బిరయ్య, కాంగ్రెస్ పార్టీ, సినియర్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పాల్గొన్నారు. మండలంలోని అని గ్రామాల్లో కాంగ్రెస్ ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు యువత తరలిరావాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కేసీఆర్ సభకు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజక వర్గ యూత్ అధ్యక్షులు మారపల్లి ప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. 20న జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు నియోజక వర్గంలోని 7మండలాల యూత్ కమిటీలు, అన్ని సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు కొలిపాక వేణు, మండల యూత్ అధ్యక్షులు గుండె మల్లేష్, కడియం యువసేన మండల అధ్యక్షులు జీడి ప్రసాద్, కడియం యువసేన మండల ప్రధాన కార్యదర్శి సంపత్ రాజ్, మండల యువజన నాయకులు గాదె రాజు, ఒగ్గు రాజు, ఎండీ అన్వర్, మునిగెల మహేష్, గోనెల శ్రావణ్, నక్క ప్రవీణ్, మాతంగి అశోక్, ఇల్లందుల విజయ్, నీరటి రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
10
మహబూబాబాద్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

సర్కారు బడుల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈవో రాము

నవతెలంగాణ-నెల్లికుదురు



సర్కారు బడుల్లో విద్యార్థులకు ఉచితంగా అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ రాము అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యలయంలో శుక్రవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాగి జావ ప్యాకెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికై ప్రభుత్వం విద్యార్థులకు ప్రతీనెల రాగి జావ, బెల్లం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నదని అన్నారు. జిల్లా కార్యలయం నుండి వచ్చిన అన్ని ప్యాకెట్లను మండలంలోని అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాన్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు, నోట్ బుక్కులు తది ఎన్నో ఉచిత సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజాన్, సంజీవ రావు. మండల ఎం.ఐ. ఎస్ కో-ఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, సీఆర్పీ డి.రవి తదితరులు పాల్గొన్నారు.

మండల సభ నేటికీ వాయిదా: ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు

నవమండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా ఎంపీటీసీల కోరం పూర్తిస్థాయిలో లేకపోవడంతో నేటికీ వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు ఎంపీడీవో శేషాద్రి ప్రకటించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం గం1.00కు జనరల్ బాడీ సమావేశం జరగాల్సి ఉండగా కేవలం ముగ్గురు ఎంపీటీసీలు హాజరు కావడంతో కోరం సరిపోక సుమారు గంటన్నర సేపు వేచి ఉన్నప్పటికీ ఎంపీటీసీలు హాజరు కాలేదు. దీంతో మండలసభ వాయిదా వేస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ వెన్నాకుల వాణి ముప్పారం ఎంపీటీసీ కదిరి జగన్ శ్రీరామగిరి ఎంపీటీసీ ఆధూరి సుభాషిని మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహిమాన్ సీనియర్ అసిస్టెంట్ రేణుక సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తీగల వేణి, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వేరువేరుగా మహబూబాబాద్ జిల్లా వైద్య అధికారి ఏ అంబరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు మొదట గూడూర్ 1.2 సబ్ సెంటర్లను తనిఖీలు చేసి పలు రికార్డులను పరిశీలించారు తదుపరి అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు వైద్యశాఖలో కొనసాగుతున్న జాతీయ కార్యక్రమాలలో సజావుగా సాగే విధంగా చూడాలని సూచించారు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు నిర్లక్ష్య ధోరణి వివరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వైద్య అధికారులకు పలు సూచనలు అందజేశారు తదుపరి తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా, హెచ్ఈఓ లోక్య నాయక్, సూపర్వైజర్ హేమలత, ఎంత అసిస్టెంట్ సర్దార్ బాబు , ఎన్ సి డి స్టాఫ్ నర్స్ లావణ్య, తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

అవినీతి అరాచక ప్రభుత్వాలను సాగనంపాలి

నవతెలంగాణ-తొర్రూరు/పెద్దవరంగర



గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అవినీతిని అంతం చేయాలంటే వారిని ఇంటికి పంపించాలని జాగో తెలంగాణ వేదిక కన్వీనర్,మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ ఓటర్ల చైతన్య ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం తొర్రూరులోని యతిరాజారావు పార్కులో వాకర్స్ తోను, అన్నారం రోడ్డులో ప్రజలతో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఉన్న వనరులను ప్రజల అభివద్ధి కోసం పూర్తిగా వినియోగించుకోవడంలో విఫలమై తన కుటుంబ అభివృద్ధి కోసం మాత్రమే చేసుకున్నారని ఆరోపించారు. 40 లక్షల మంది నిరుద్యోగులు వాళ్ళ ఆశలను, ఆకాంక్షలను తీర్చుకోవటం కోసం గత పది సంవత్సరాల నుండి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగులు ఆర్థికంగా చితికి పోయి ముసలి వాళ్ళ అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22 లక్షల మంది గా ఉన్న కౌవులు రైతులకు రైతుబంధు ఇవ్వకుండా విదేశాలలో స్థిరపడ్డ వ్యాపారస్తులకు, సినిమా హీరో, హీరోయిన్లకు 18 లక్షల కోట్లు రైతుబంధు రూపేనా సహాయం చేయటం ఏమిటని ప్రశ్నించారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి అందరిపై అప్పుల భారాన్ని మోపుతూ అవినీతి పరిపాలన సాగిస్తున్నాడని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని వెలికితీసి ప్రతి వ్యక్తికి 15 లక్షల రూపాయల అకౌంట్లో వేస్తానంటే ఐదు కోట్ల మంది ఖాతాలు తెరిచారని ఎవరికీ రూపాయి వేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రొఫెసర్స్ వినాయక రెడ్డి, పద్మజా దళిత శక్తి రాష్ట్ర కన్వీనర్ శంకర్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు స్వరూప,ముంజంపల్లి వీరన్న, కల్పన, గౌస్ సంధ్య, సౌజన్య రాములు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడి కుటుంబానికి జెడ్పీ ఫ్లోర్ లీడర్ పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గురువారం రోజు గీతా కార్మికుడు వత్తిలో భాగంగా తాటి చెట్టు పై నుండి మతి చెందిన విషయం తెలుసుకున్న తొర్రూర్ జెడ్పిటిసి నాగలపల్లి శ్రీనివాస్ మతుని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్ రాయిశెట్టి వెంకన్న , ధర్మారపు యాకయ్య యనమాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపునకు విస్తృత ప్రచారం



నవతెలంగాణ-గార్ల

ఇల్లందు నియోజక వర్గ సీపీఎం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి లు ప్రజలను కోరారు. సిపిఎం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కష్ణ గెలుపును కాంక్షిస్తూ మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ పార్టీ, రాష్ట్రంలో 10 ఏళ్లపాటు అధికారులు ఉన్న బిఆర్ఎస్ పార్టీలు తమ వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి డబ్బు సంచులతో ఓటర్లను ప్రలోభాలు పెట్టి ఓట్లు దండుకునేల కుయక్తులు పన్నుతున్నారని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసులకు పోడు భూములు, దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ ప్రచారంలో డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు వంగూరి కొండయ్య, మాజీ ఎంపిటీసి వంగూరి పద్మ, వార్డు సభ్యురాలు వి.రాణీ,నాయకులు,కార్యకర్తలు కేళోత్ బాలా, బి.రాజేష్,అరోగ్యం,యం వాణి,వి. మహేష్, కె.రాం బాబు, మంగమ్మ, బంగారమ్మ, లక్ష్మీ, సాయి తదితరులు ఉన్నారు.

ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులను స్క్రూటీనీ చేయించుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచార ఖర్చులను విడతల వారీగా స్క్రూటీనీ ని చేయించుకోవాలని మహబూబాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అలివేలు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.102 మహబూబాబాద్ నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీలో ఉన్నారని వారు చేసే ఎన్నికల ప్రచారం ఖర్చులను ఫేస్ వన్, టు, త్రీ లలో నిర్దేశించిన సమయాల్లో రిజిస్టర్లను తీసుకుని వచ్చి ఎన్నికల వ్యయ పరిశీల కుల సెల్ లో స్క్రూటీనీ ని చేయించుకోవాలని తెలిపారు.బహుజన సమాజ్ పార్టీ కి చెందిన అభ్యర్థి గుగులోతు శేఖర్ నాయక్ ఫేస్ వన్ గా 18 వ తేదీ ఉదయం 10 గంటలకు పేస్ 2 లో 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఫేస్ త్రి లో 26వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రచారానికి అయ్యే ఖర్చులను స్క్రూటీనీ ని చేయించుకోవాలన్నారు.అదేవిధంగా భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు ఫేస్ టూ లో 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు పేస్ 3 లో 26వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ ప్రచార ఖర్చులను స్క్రూటీనీ ని చేయించుకోవాలన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ భూక్య 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఫేస్ వన్ , ఫేస్ టూ లో 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు, ఫేస్ త్రీ లో 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు స్క్రూటీ చేయించుకోవాలన్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన హుస్సేన్ నాయక్ జాటోత్ తమ పార్టీకి చెందిన వేయ ఖర్చులను మొదటి విడతగా ఈ నెల 18వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రెండో విడతగా ఈనెల 22వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు మూడో విడతగా ఈనెల 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు స్క్రూటీని చేయించుకోవాలన్నారు. ధర్మ సమాజ పార్టీకి చెందిన అభ్యర్థి జాటోత్ చక్రవర్తి తమ పార్టీ వ్యయకర్చులను మొదటి విడతగా ఈనెల 18వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు రెండవ విడతగా 22వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు మూడవ విడతగా 26వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు స్క్రూటీనీ ని చేయించుకోవాలన్నారు. మార్కిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బిచ్చు నాయక్ జాటోత్ పార్టీ వ్యయ ఖర్చులను మొదటి విడతగా ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు రెండవ విడతగా 23వ తేదీ ఉదయం 10 గంటలకు మూడో విడతగా 27వ తేదీ ఉదయం 10 గంటలకు తమ రిజిస్టర్ లను స్క్రూటీ నీ చేయించుకోవాల న్నారు. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన అభ్యర్థి రాందాసు పోనక తమ పార్టీ ప్రచార ఖర్చులను మొదటి విడతగా ఈ ఈ నెల 19వ తేదీ ఉదయం 10:30 గంటలకు రెండో విడతగా ఈ నెల 23 ఉదయం 10:30 గంటలకు మూడో విడతగా ఈనెల 27వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు స్క్రూటీనీ ని చేయించుకోవాలన్నారు. బహుజన ముక్తి పార్టీకి చెందిన వట్టం ఉపేందర్ తమ పార్టీ ప్రచార ఖర్చులను మొదటి విడతగా ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు రెండవ విడత 23వ తేదీ ఉదయం 11 గంటలకు మూడవ విడత 27 వ తేదీ ఉదయం 11 గంటలకు రిజిస్టర్ లను తెచ్చుకొని స్క్రూటీనీ ని చేయించుకోవాలన్నారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు డి వి నాయక్ మొదటి విడతగా 19వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు రెండో విడత 23 మధ్యాహ్నం 12 గంటలకు మూడో విడత 27వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తమ రిజిస్టర్ లను తెచ్చుకొని స్క్రూటీనీ ని చేయించుకోవాలన్నారు. స్వతంత్ర అభ్యర్థి నునావత్ రమేష్ తమ పార్టీ ప్రచార ఖర్చులను మొదటి విడతగా ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రెండో విడత 23వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు మూడో విడత ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు రిజిస్టర్ లను వెంట తెచ్చుకొని స్క్రూటీనీ చేయించుకోవాలన్నారు. స్వతంత్ర అభ్యర్థి బట్టు భిన్నమ్మ తమ పార్టీ ప్రచార ఖర్చులను మొదటి విడతగా ఈనెల 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రెండో విడతగా 23వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు మూడో విడతగా 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రిజిస్టర్ లను వెంట తెచ్చుకొని స్క్రూటీనీ చేయించుకోవాలన్నారు. స్వతంత్ర అభ్యర్థి వెంకన్న గుగులోతు తమ పార్టీ ప్రచార ఖర్చులను ఈనెల 19వ తేదీ మొదటి విడతగా సాయంత్రం నాలుగు గంటలకు 23వ తేదీ రెండో విడతగా సాయంత్రం నాలుగు గంటలకు మూడో విడతగా ఈనెల 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు తమ పార్టీ ఖర్చులను సంబంధించిన రిజిస్టర్లను వెంట తెచ్చుకొని స్క్రూటీ చేయించుకోవాలన్నారు.



ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి: ఆర్వో నరసింహారావు

నవతెలంగాణ-మరిపెడ

ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికంగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డోర్నకల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తొర్రూరు ఆర్డీవో నరసింహారావు పిలుపునిచ్చారు.శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనం ముందు ఓటర్ల రంగోలి ద్వారా ఓటర్లకు చైతన్యం కల్పించారు.భారత ఎన్నికల సంఘం మాదేశాల మేరకు ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమంను పురస్కరించుకొని చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమం లో భాగంగా యువతను ఉత్తేజపరిచేందుకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన మహిళలను ఉత్సవపరిచారు. మహిళలు ఎంతగానో ఇష్టపడి ముగ్గుల ద్వారా ప్రాధాన్యత ఇస్తారో అంతకంటే ఓటు హక్కు ను వినియోగించుకోవడంఅదే భాధ్యత అన్నారు.సమాజ చైతన్యానికి, నవసమాజ పునర్నిర్మాణం కు ఓటు హక్కు వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికీ చెప్పాలని 100 శాతం ఓటుహక్కు వినియోగించుకునేలా యువత భాధ్యత తీసుకోవాలన్నారు. యువత తో ప్రజాస్వామ్యం విలువలను కాపాడతామని నిస్వార్థంగా ఈ మహాయజ్ఞంలో భాగస్వాములం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి తాహసిల్దార్ డి సైదులు, మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, సిడిపిఓ శిరీష, ఏపీఎం బానోత్ రాములు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సిబ్బంది, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

23, 24 న హెూమ్ ఓటింగ్...!

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈసారి హెూం ఓటింగ్ నూతన విధానాన్ని ముందుకు తీసుకొచ్చినట్టు డోర్నకల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు. శుక్రవారం ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి తొర్రూర్ డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు, తో కలిసి నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 సంవత్సరాలు నిండిన వద్ధులకు, 40శాతం కలిగిన వికలాంగులు ,దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా హెూమ్ ఓటు విధానాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందస్తుగానే ఓటర్లకు నోటీస్ అందిస్తామన్నారు.ఈనెల 23 24 తేదీలలో హెూమ్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. . వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఇతర అభ్యర్థులు హెూమ్ పోలింగ్ పాల్గొనే ఓటర్లకు ఎన్నికల అధికారులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మరిపెడ సిఐ ఎల్ రాజు, సహాయ ఎన్నికల అధికారి డి సైదులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికేతరుడికి తగిన గుణపాఠం చెప్పాలి



నవతెలంగాణ-గీసుకొండ

అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడానికి యత్నిస్తున్న స్థానికేతరుడు రేవూరి ప్రకాష్‌రెడ్డికి నియోజకవర్గ ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ పిలుపునిచ్చారు. మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీలు ఎండి.అల్లావుద్దీన్, ఎండి.రాజామహమ్మద్, ఎండి.రంజాన్ కుటుంబ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరగా వారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి లక్ష కోట్ల మెజార్టీతో గెలుపు ఖాయమని అన్నారు పార్టీలో చేరిన వారిలో తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్యపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ నాయకులు పేర్ల శ్రావణ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్టయ్య, గ్రామకార్యదర్శి, నర్సయ్య, ఆదిరెడ్డి, కోటి ఓదెల, మహేందర్, ప్రవీణ్, హరికష్ణ, శివ, యుత్ సభ్యులు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యత



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యత అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 8వ సెంటర్‌లో శుక్రవారం ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలలో హసన్‌పర్తిలో ఓటు హక్కును వినియోగించుకునే వారి ఓటర్ల సంఖ్య తక్కువగా నమోదై ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటునుఆయుధంగా వాడుకొని ఓటింగ్‌లో పాల్గొని మంచి నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, రజనీ, భాగ్య, రజనీ, స్వరూప, అనిత, అయాలు, మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అందరిలో సహాయ దృక్పథం ఉండాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నవీళ్ళ రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మృతురాలు, భర్త యాకయ్య ఇద్దరు వికలాంగులు కావడంతో విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు, దాతల సహకారంతో వాట్సఅప్ గ్రూప్ సభ్యులు రూ. 22,500 వేలు సేకరించారు. అనంతరం గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ మాట్లాడుతూ ఈ డబ్బులను బ్యాంకులో లేదా పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి వారి ఆరోగ్య రీత్యా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, విద్యావంతులు అందె వెంకటేశ్వర్లు,బొమ్మెర సతీష్, వట్టే రవికిరణ్, రుద్రురాజు, మొగిలి, స్వామి, బాలకష్ణ, మాడుగుల కుమారస్వామి, బాబు, ఊడుగుల శ్రీనివాస్, మహమ్మద్ షరీఫ్, విజేందర్, కటుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన నాంపల్లి మల్లయ్య కుటుంబానికి మృతుని కుమారుడు నాంపల్లి సంపత్ తండ్రి మృతి పట్ల మిత్రులు విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మీనారాయణ కన్నం భాస్కర్, మండల మల్లయ్య, మొగులాజి ఈశ్వర్, లక్ష్మస్వామి, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు, మజ్జిగ కుమారస్వామి, చీకటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కమిటీలతోనే సమైక్యలు సంఘటితం



నవతెలంగాణ-వర్ధన్నపేట

సబ్ కమిటీల భాగస్వామ్యంతోనే మహిళా సమైక్యలు సంకటితమై మరింత బలోపేతం అవుతాయని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గంగా గ్రామైక్య సంఘం నెలసరి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 16 నుండి ప్రారంభమైన గ్రామైక్య సంఘాల నెలసరి సమావేశాల్లో సర్వసంఘాల సభ్యుల అభిప్రాయం మేరకు సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంస్థల విస్తరణకు సబ్ కమిటీలే పట్టుకొమ్మలని వివరించారు. కమిటీల సభ్యులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినపుడే సంస్థలు సుస్థిరత సాధిస్తాయన్నారు. సిబ్బంది కమిటీ సభ్యులకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ.. సంస్థల బలోపేతానికి కషి చేయాలని సూచించారు. నిబంధనల ప్రకారం కమిటీల పనితీరులో సమైక్యల సిబ్బంది జోక్యం చేసుకోరాదు అన్నారు. ఒక్కొక్క కమిటీలో ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులతో కూడిన ఆస్తుల పర్యవేక్షణ కమిటీ, బ్యాంకు లింకేజీ కమిటీ, జెండర్ కమిటీ మూడు కమిటీలను మూడు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సమావేశా ల్లో సమైక్యల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు బొంతల మౌనిక, ఎడ్ల అరుణ, నీరజ, మోడం కవిత, ఎల్లమ్మ సప్న, సంధ్య, సరిత గ్రామ సమైక్యల సహాయకులు ఆకుల స్రవంతి కత్తి స్రవంతి సమైక్యల సర్వ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే విజయానికి సోపానాలు

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే విజయానికి సోపానాలు అని ఇస్లావత్ తండా సర్పంచ్ ఇస్లావత్ రమేష్ అన్నారు. గ్రామంలో శుక్రవారం గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రతీ తండాలకు బీటీ, సీసీ రోడ్లు నిర్మించి అభివద్ధి చేశారన్నారు. పర్వతగిరి నుండి రెడ్లవాడ వయా ఇస్లావత్‌తండా, దౌలత్‌నగర్ రింగురోడ్డు చేసిన ఘనత రమేష్ కే దక్కుతుందని తెలిపారు.మూడో సారి హ్యాట్రిక్ విజయం సాధించడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీర్యానాయక్, గ్రామపార్టీ అధ్యక్షులుదేవేందర్, యూత్‌అధ్యక్షులు భూక్యా భాస్కర్, మూడు రవీందర్, వెంకన్న, ఆటో బాలు, పరుశరామ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని 260,262 బూత్‌లలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు ఇంటింటి ప్రచారం కొనసాగించా రు.అలాగే మండలంలోని బూరుగుమల్లలో యాదవ సంఘం సభ్యు లు ఆరూరి రమేష్ గెలుపు కోసం మద్దతు ఇస్తామని తీర్మానం చేసుకు న్నారు. మండలంలోని అన్నారంషరీఫ్,పెద్ద తండా,గోరు గుట్ట తం డా, తూర్పు తండా, మూడెత్తు ల తండాల్లో ఇంటింటి ప్రచారం జో రుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరూరికి ఓటేసి అండగా నిలుద్దాం

ఐనవోలు : పెరుమాండ్ల గూడెంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట శాసనసభ్యులు అరూరి రమేష్ విజయానికి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల గురించి ఓటర్లకు వివరించారు. అరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రచారం చేశారు. ఈ కార్యక మంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, మాజీ సర్పంచ్ కావాటి స్వామి, జిల్లా మహేందర్, కోల కిష్టయ్య, సంపత్, పిడుగు యాకమల్లు, దుప్పెల్లి రవి, కందిక రాజశేఖర్, సాయి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 19న నిర్వహించనున్న ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితీ జిల్లా ప్రథమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏసిపిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెలగందుల రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 19న ఆదివారం సుబేదారి ఆవోపా భవన్ సమీపంలోని రాఘవేంద్ర కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9.30గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా గందే ప్రేమ్‌గాంధీ, చీకోటి ప్రవీణ్, బొద్దుకూరి కిరణ్‌లు హాజరవుతున్నారన్నారు. జిల్లాలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.షణ్ముగరాజన్, ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్‌లు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి అశ్వినితానాజీ వాకడే అధ్యక్షతన అఖిలపక్ష నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల్లోపు ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా ఫేక్‌న్యూస్‌లు శాంతి భద్రతలను విఘాతం కలిగించే పోస్టులు పెట్టొద్దన్నారు. అలాంటి పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సి విజిల్ ఆప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని ఏమైనా ఫిర్యాదులు వచ్చిన గంట లోగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా ఆర్ఓ అశ్వినితానాజీవాఖడే మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం అభ్యర్థులు విధిగా మూడు రకాల (ఏ,బి,సి)వ్యయ రిజిస్టర్లు నిర్వహించాల్సి ఉంటుందని, అట్టి రిజిస్టర్‌లను ఈనెల 18, 22, 27 తేదీల లో రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో కేంద్ర వ్యయ పరిశీలకులు పరిశీలించి షాడో రిజిస్టర్ కు అభ్యర్థి నిర్వహిస్తున్న రిజిస్టర్ సరి పోల్చడం జరుగుతుందని, అభ్యర్థులు చేసే ఖర్చులను రేట్‌చాట్ ప్రకారం లెక్కించడం జరుగుతుం దని, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజుల లోగా జిల్లా ఎన్నికల అధికారి (డిఈఓ)కు రిజిస్టర్ లు అందజేయాలని లేనిచో సెక్షన్10ఏ క్రింద అనర్హులు అవుతారన్నారు.

పోలింగ్ నిర్వహణకు ముందు 48 గంటల ముందే ప్రచారాన్ని ఆపివేయాలని, ఈ కూలింగ్ పీరియడ్ లో ప్రచారం నిర్వహించకూ డదని, అభ్యర్థులు 3 సార్లు ప్రింట్ మీడియాలో పూర్వపరాలు వివరాలు ప్రచురించాలని, అభ్యర్థి ఎన్నికల్లో రూ.40 లక్షలకు మించి ఖర్చుచేయడానికి వీలులేదని, ఖర్చుపెట్టే ప్రతిరూపాయి రిజిస్టర్‌లో నమోదు చే యాలన్నారు. ఇప్పటి వరకు వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలో సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, వ్యయ రిజిస్టర్‌ల సమర్పణకు అభ్యర్థి తరపున ఏజెంట్ ను నియమించుకుని సమర్పించవచ్చునని, చేసే ఖర్చులు అభ్యర్థికి, పార్టీకి ఎలా వెళతాయని అంశం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు సంజీవరెడ్డి, రామిరెడ్డి, సహాయక వ్యయ పరిశీలకులు నాగనారాయణ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ విజయ్, పోటీలో ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

యువవర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

యువవర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలనే లక్ష్యంతో ఉండాలి కానీ జాబ్ సీకర్స్ కాదని భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ హైదరాబాద్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్ కేసీ.చౌదరి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో శుక్రవారం ఎన్‌లైటెనింగ్ ది ఎంటర్‌ప్రిన్యూరియల్ స్పిరిట్ ఫాస్టెరింగ్ ఇన్నోవేషన్ అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ఆష్కరణ అనేది ఏదైనా కొత్త ప్రక్రియ అని, ఇది కొత్త టెక్నాలజీలను పరిచయం చేయడం ద్వారా పునరుద్దరించబడిన, తాజాగా అందించబడిన సేవ అన్నారు. కొత్త ఆలోచనకు వాణిజ్య విలువ ఉండాలన్నారు. విలువను సష్టించడం అనేది ఆవిష్కరణ నిర్వచించే లక్షణమన్నారు. భారత ప్రభుత్వం అన్ని కీలక ఆవిష్కరణలను తీసుకొని, వాటిని ఒక ప్రత్యేకమైన ప్రక్రియ, ప్రత్యేకమైన వ్యాపార నమూనాను అభివృద్ధి చేయడానికి ఎంఎస్ఎంఈకి పంపుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన ఇన్‌స్టిట్యూట్ కిట్స్ వరంగల్‌తో సహ తెలంగాణలో 59 హోస్ట్ ఇన్‌స్టిట్యూట్‌లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం 1.15 లక్షల స్టార్టప్‌లను గుర్తించిందన్నారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి టి-హబ్, టి-వర్క్స్ ఉన్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రం పనితీరు విభాగంలో నంబర్ వన్ ర్యాంక్ సాధించిందన్నారు. మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) 27 బ్రాంచ్ ఇన్‌స్టిట్యూట్‌లు, 22 టెక్నాలజీ సెంటర్‌లను కలిగి ఉందన్నారు. ఇది 6000 ఉత్పత్తులను తయారు చేస్తోందని, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.



అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను నిర్వహించడం, నైపుణ్యాభివద్ధి శిక్షణ, మార్కెటింగ్, ఆవిష్కరణ, యువతలో వ్యవస్థాపకత సృష్టిని నిర్వహిస్తోందన్నారు. మీకు వినూత్న ఆలోచనఉంటే బ్యాంకర్లు ఎంఎస్ఎంఈ ద్వారా 95శాతం విలువైన విత్తన మూలధన సహాయాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోకారెడ్డి మాట్లాడుతూ అనధికారిక చర్చ ద్వారా అతిథి ప్రవేశపెట్టిన కొత్తసవాళ్లు, ఐస్కోర్ఆర్ఈ కోసం కేంద్రం ద్వారా మా ఇన్‌స్టిట్యూట్‌లో ఆవిష్కరణలను నిర్వహిస్తున్నప్పటి నుండి హ్యాకథాన్ ద్వారా యాక్టివ్ పార్టిసిపేషన్ ద్వారా రూ.1 కోటి నిధులు పొందామని తెలిపారు. ఆవిష్కరణ, వ్యవస్థాపకత అభివృద్ధి కోసం విద్యార్థుల ఆలోచనను పెంపొందించడానికి పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి ఉపాధ్యాయుడు మార్గదర్శక సాధనమన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఐస్కోర్ఆర్ఈ హెడ్ ప్రొఫెసర్ కె.రాజానరేందర్ రెడ్డి, రూపేష్ కుమార్, మయా, మోక్షిత్, విష్ణు, వివిధ విభాగాల హెచ్ఓడిలు, డీన్‌లు, ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, ప్రొఫెసర్ వి.రాజగోపాల్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి.ప్రభాకరాచారి, హెడ్స్ ప్రొఫెసర్ పి.నిరంజన్, ప్రొఫెసర్ ఎం.శ్రీకాంత్, ఐఐసి ప్రెసిడెంట్, డాక్టర్ యస్.సునీల్‌ప్రతాప్‌రెడ్డి, ఐఐసి కన్వీనర్, కె.అజిత్, ఐడిఎల్ కన్వీనర్, కె.కిషోర్ కుమార్, ఐడియా ల్యాబ్ టెక్ కన్వీనర్, డాక్టర్ రాజు, డాక్టర్ చంద్రమౌళి, సమీర్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యంకు టీఎన్‌జీవోస్ కాలనీవాసుల మద్దతు



నవతెలంగాణ-నయీంనగర్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు నగరంలోని టీఎన్‌జీవోస్ కాలనీ అధ్యక్షుడు కొక్కిరాల రవీందర్‌రావు, కమిటీ సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ లిఖితపూర్వకంగా ఏకగ్రీవ తీర్మాణం చేశారు. శుక్రవారం కాలనీలో నిర్వహించిన సమావేశంలో తీర్మాణం చేసుకుని దాస్యం వినయ్‌భాస్కర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కొక్కిరాల రవీందర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంమానికి అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులకు మా కాలనీవాసులు ఆకర్షితులై వినయ్ భాస్కర్ విజయం సాధించడానికి మావంతు సహకారం అందించడానికి ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి కిషోర్ నాయక్. సలహాదారుడు కుందూరు అనిల్ రెడ్డి,కమిటీ సభ్యుల, కాలనీవాసులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కోటాలో క్రీడాకారుడికి ప్రభుత్వ ఉద్యోగం



నవతెలంగాణ-హసన్‌పర్తి

జనగామ జిల్లా జఫర్‌ఘడ్ మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన సరూర్ నగర్ క్రీడామండలి సాయి వాలీబాల్ అకాడమీ క్రీడాకారుడు పి. ప్రశాంత్ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. వాలీబాల్ శిక్షకుడు మో హన్‌రావు సమక్షంలో శిక్షణ పొందిన క్రీడాకారుడు పి.ప్రశాంత్ ప్రతిభాపాటవాలను గుర్తించి చెన్నై ప్రభుత్వం ఎస్‌బీఐలో క్రీడాకోటాలో ఉద్యగమిచ్చి గౌరవించింది. నవంబర్ 1వ తేదీన ఆయన ఉద్యోగ బాధ్యతల్లో చేరారు. మోహన్ తన సుశిక్ష ణలో క్రమశిక్షణతో శ్రమించి ఉన్నత స్థాయి క్రీడాకారుడిగా ఎదిగి క్రీడాకోటాలో ఉద్యోగం సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్‌స్పోర్ట్స్ ఆఫీసర్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, కోచ్ మోహన్‌రావు, తెలంగా ణ రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించిన ప్రశాంత్‌ను అభినందించారు.

విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్

- ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు నిరుద్యోగుల కు దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిన కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిరుద్యోగులు, విద్యార్థులు అందరూ కలిసి చిత్తుచిత్తుగా ఓడించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు యూనివర్సిటీ విద్యార్థులు బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ను చిత్తుచిత్తుగా ఓడించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లుగా విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. విద్యారంగ సమస్యలను పూర్తిగా పట్టించుకోలేదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఇంటికో ఉద్యోగం కేజీ టూ పీజీ ఉచిత విద్య, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనపథకం, నిరుద్యోగ భతి వంటి హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. అంతే కాకుండా టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష పేపర్ లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారన్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ పదేళ్ల కాలంలో విద్యార్థులు, నిరుద్యోగులకు కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ విద్యార్థి నాయకులు స్టాలిన్, మచ్చ పవన్, కళ్యాణ్, ప్రవీణ్, సందీప్, రాజ్ కుమార్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పీలో పలువురి చేరిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని శంకరం తండాకు చెందిన ముగ్గురు వార్డు సభ్యులతో పాటు యువకులు, తండావాసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి నర్సంపేట డిఎస్పి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్ కుమార్ సమక్షంలో 40 కుటుంబాలు బిఎస్పి లో చేరారు. వారికి పార్టీ కండువ కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఒంటరి రాములు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను ఆదరిస్తున్న ప్రజలు

- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజల్లో విశ్వాసం నెలకొందని, అధికారం చేపట్టిన 100 రోజుల్లో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని నర్సింహులపల్లె, గట్లకానిపర్తి, సూరంపేట, మాందారిపేట, గోవిందాపూర్, జోగంపల్లి, పెద్దకొడపాక, మైలారం గ్రామాల్లో శుక్రవారం వైయస్ఆర్టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తో జిఎస్ఆర్ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీపై విశ్వాసం సన్నగిల్లిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాలలో రోడ్లు సౌకర్యం కల్పించలేని వ్యక్తికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ వైద్య సేవలు, 108 సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందాయని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు తీసుకున్న లబ్ధిదారులందరూ కాంగ్రెస్కు ఓటు వేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతున్న కార్యకర్తలను, పార్టీలో కొత్తగా చేరిన వారందరినీ కలుపుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు.

ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, రాజు, శంకర్, డిటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రాజనాల, గుండా ప్రకాష్‌రావు



నవతెలంగాణ-మట్టెవాడ

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి, వరంగల్ మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. రెబల్ అభ్యర్థిగా తూర్పు బరిలో నిలుస్తూ నామినేషన్ దాఖలు చేసిన రాజనాల శ్రీహరి రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం ఒత్తిడి మేరకు తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అధిష్టానం వ్యవహార శైలినచ్చక తీవ్ర అసంతప్తితో ఉన్న ఆయన శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అనంతరం రాజనాల శ్రీహరి, గుండా ప్రకాష్ రావులు మాట్లాడుతూ అసమర్థుడైన, ప్రజల బాగోగులు పట్టించుకోకుండా తూర్పు అభివృద్ధిని గాలికి వదిలేసి ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్న నన్నపునేని నరేందర్‌కు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తూ బిఫామ్ ఇవ్వడం నచ్చలేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి, కొండ సురేఖ గెలుపుకు శాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు.

డాక్టర్ రామకృష్ణకు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ జిల్లా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాహుల్ గాంధీ వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తూర్పు అభ్యర్థి కొండా సిరేఖ గ ఏఐసీసీ ఇంచార్జిలు దాల్వి సంజయ్ కర్ణాటక హెల్త్ మినిస్టర్ దినేష్ జిల్లా నాయకలతో కలిసి రాహుల్ గాంధీ ని కలువడం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రామకష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సెపక్‌తక్రా జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుభాషినిదేవి తెలిపారు. ఈనెల 16న జాకారంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పదవ తరగతి చదువుతున్న నవ్యశ్రీ, దివ్యశ్రీ, 9వ తరగతి చదువుతున్న కృష్ణవేణి, సిరి, రజిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఈనెల 19, 20న జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని దేవి, వైస్ ప్రిన్సిపల్ వసంత, పి ఈ టి అమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వెరోనిక మృతి పట్ల వెంకట్రాములు సంతాపం



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్ర వేజ్‌బోర్డు మాజీ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జున్ను జఖర్యా సతీమణి వెరోనిక శుక్రవారం హనుమకొండలోని తమ స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వెరోనిక భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసి సానుభూతిని తెలియజేసిన వారిలో టిఆర్ ఎ స్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, ప్రముఖ విద్యావేత్త ఆర్. షణ్ము ఖాచారి తదితరులు ఉన్నారు.

పశ్చిమలో అభివృద్ధికి పట్టంకట్టండి : రేవతి



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అడ్వకేట్స్ కాలనీలోని అపార్ట్మెంట్స్ లలో ఇంటింటి ప్రచారాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే దాస్యం వినయ్ భాస్కర్ ను గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఓటేస్తే ఐదు సంవత్సరాలు మీకు సేవకుడిగా పని చేసే వినయ్ భాస్కర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల వల్ల దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని, బిఆర్ఎస్ పార్టీని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినయ్ భాస్కర్ ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింట ప్రచారంలో మహిళలు సైతం మేము సైతం వినయన్న కు బాసటగా నిలుస్తామని ప్రతిమభూనారు.కార్యక్రమంలో 31 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొడిసెట్టి అనిల్ కుమార్, బిఆర్ఎస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ చంద్రకళ, మధు, జూకంటి రాము,లక్ష్మణ్, కేశవరెడ్డి, శోభారాణి, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హానర్ ల్యాబ్స్ లిమిటెడ్ మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డిగ్రీ పూర్తి చేసుకున్న యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించుటకు హానర్ ల్యాబ్స్ లిమిటెడ్ పూణె ఆధ్వర్యంలో ఈనెల 19న ఉదయం 10 గంటల నుండి హన్మకొండ ములుగు రోడ్డులో గల రామప్ప జూనియర్ కళాశాల నందు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది. ఎంపికైన అభ్యర్థులకి 3 లక్షల రూపాయల వేతనంతో పాటు ఉచితహాస్టల్ భోజనం క్యాంటిన్ వసతి కల్పించబడును.ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూకి ఆటెండ్ అయ్యేవారు వారి పాటు ఎడ్యుకేషనల్ డాక్యుమెంట్లు, ఆధార్ కార్డ్, పాన్కార్డ్, ఇపాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకునిరాగలరు. 2019 నుండి 2023 డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులని మరిన్ని వివరాలకు రామప్ప జూనియర్ కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్ గౌడ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్యాల వినోద్‌కుమార్ సెల్ నెంబర్‌లో 9701036348 సంప్రదించాలన్నారు.

హింగే లక్ష్మికి జిల్లాస్థాయి ప్రథమ బహుమతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న హింగే లక్ష్మీ అనే విద్యార్థికి ఉపన్యాస పోటీల్లో హనుమకొండ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ భయ్యా సునీత తెలిపారు. జాతీయ వైద్య దినోత్సవం 2023 పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో, మానవ జీవన విధానంలో ప్రకతి పాత్ర అనే అంశంపై పాఠశాల, మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించగా, సూరారం గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని హింగే లక్ష్మికి ప్రథమ బహుమతితోపాటు రూ.3వేలు పారితోషికంతోపాటు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందినట్లు తెలిపారు. ఆమె వెంట ఉపాధ్యాయులు పరకాల శ్రీనివాస్, శివకుమార్ తదితరులు ఉన్నారు. ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హింగే భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు.

డిజిటల్ స్క్రీన్ స్వాధీనం

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రచార వాహనంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ కు పర్మిషన్ పత్రాలు చూపకపోవడంతో ఎన్నికల మోడల్ కోడ్ అధికారి, తహసిల్దార్ సుభాషిని ప్రచార వాహనాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం డిజిటల్ స్క్రీన్ కు పత్రాలు ఉండాల్సి ఉండగా, ఎన్నికల అధికారులు తనిఖీ చేయగా వాహనానికి మాత్రమే పర్మిషన్ పత్రాలు చూపించారు. డిజిటల్ స్క్రీన్ పర్మిషన్ పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదేరోజు సాయంత్రం డిజిటల్ స్క్రీన్‌కు పర్మిషన్ పత్రాలు చూపించ డంతో వాహనాన్ని వదిలివేసినట్లు తహసిల్దార్ సుభాషిని తెలిపారు.

కాంగ్రెస్ ప్రచారంపై ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట

సార్వత్రిక ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రచార షెడ్యూల్లో మార్పు చేసి వేరే గ్రామాల్లో ప్రచారం చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, ఎంపీఓ రంజిత్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ఇంటింటి ప్రచారంలో భాగంగా శాయంపేట మండలంలో 17న కొత్తగట్టుసింగారం, మాంధారిపేట, గోవిందాపూర్, జోగంపల్లి, పెద్దకోడపాక, మైలారం గ్రామాల్లో, 18న నర్సింహులపల్లి, గట్లకానీపర్తి, సూరంపేట, ఆరెపల్లి, శాయంపేట గ్రామాలలో ప్రచారానికి ఎన్నికల అధికారుల నుండి పర్మిషన్ తీసుకున్నారు. పర్మిషన్ ను ఉల్లంఘిస్తూ 17న నర్సింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట గ్రామాల్లో జీఎస్ఆర్ ప్రచారం నిర్వహించారు. 18న నిర్వహించాల్సిన గ్రామాల్లో 17న ఇంటింటి ప్రచారం నిర్వహించడంతో దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఫ్లయింగ్ స్కాడ్ అధికారి రంజిత్ కుమార్ తెలిపారు. దీనిపై ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి తదుపరి చర్య తీసుకుంటారని తెలిపారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ



నవతెలంగాణ-ఐనవోలు

నందనం గ్రామంలో శుక్రవారం ఓటర్లకు స్లిప్పుల పంపిణీ చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ఓటరు ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లేదా ఎన్నికల వ్యయ ఉల్లంఘన జరిగితే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదుకు 100 నిమిషములలో ప్రతిస్పందన ఉంటుందని నందనం గ్రామ బూత్ లెవెల్ ఆఫీసర్ అశోక్ తెలిపారు.

అభ్యర్థుల వ్యయ వివరాలు విధిగా చూపించాలి

- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు పంజాబ్‌రావు గవాండే



నవతెలంగాణ-సుబేదారి

అభ్యర్థులు తాము ఖర్చు చేస్తున్న వ్యయాన్ని తప్పకుండా చూపించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్ రావు గవాండే అన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసిన రోజు నుండి కౌంటింగ్ వరకు ప్రతి ఖర్చు ఎన్నికల వ్యయం కింద జమ అవుతుందని ఆయన అన్నారు. హనుమకొండ కలెక్టరేట్లోని సమావేశ హాలులో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఒక అభ్యర్థి గరిష్టంగా ఎన్నికల వ్యయం రూ.40 లక్షలకు మించరాదన్నారు. రూ.40 లక్షల రూపాయలకు మించి ఖర్చు చేసినట్లయితే ఎన్నికల కమిషన్ అనర్హులుగా ప్రకటిస్తుందన్నారు. అభ్యర్థులు కరపత్రాలు పోస్టర్లు అనుమతి తీసుకున్న తర్వాతనే ప్రచారానికి వినియోగించాలన్నారు. ప్రతి కరపత్రం పోస్టర్ పైన ముద్రించిన వారి పేరు ఫోన్ నెంబరు ఎన్ని ప్రతులు అనేది తప్పనిసరిగా సూచించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో వాడిన ప్రతి ప్రచార సాధనాల రేటు జిల్లా ఎన్నికల అధికారి నిర్ణయించిన ధరల పట్టిక ప్రకారం ఖర్చు చూపించాల్సి ఉంటుందన్నారు. స్టార్ కంపెనీ తో సభలు సమావేశాలు నిర్వహించినప్పుడు ఆ ఖర్చులు సంబంధిత అభ్యర్థి మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. స్టార్ క్యాంపెనర్ సభలో సమావేశాల్లో ఒకరికి మించి అభ్యర్థులు పాల్గొన్నట్లయితే ఆ సభకు అయిన ఖర్చును హాజరైన అభ్యర్థులకు సమానంగా లెక్కిస్తామన్నారు. అభ్యర్థులు ఎన్నికల్లో డబ్బులు, గిఫ్టులు పంచితే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు.

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పకుండా పత్రికల్లో ఏవైనా కేసులు ఉన్నాయా లేవా అనే వివరాలను మూడుసార్లు పోలింగ్ ముందు వరకు ప్రకటన ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పోటీల్లో ఉన్న అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని చూపించనట్లయితే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. అభ్యర్థులు ఒకరోజు రూ.10 వేల కంటే ఎక్కువ నగదును ఖర్చు చెయకూడదన్నారు. అభ్యర్థులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, వాహనాల, వినియోగించే పూలదండలు కార్పెట్, వాటర్, టీ, ఇలా అన్నీ కూడా ఎన్నికల వ్యయం కింద జమ అవుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ బ్యాంకు అకౌంటును అప్డేట్ చేసుకోవాలన్నారు. ఏవైనా పత్రికల్లో, చానళ్ల లో అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు వస్తే ఎం సి ఎం సి కమిటీ వాటిని గుర్తించి సంబంధిత అభ్యర్థులకు నోటీసులు అందజేస్తుందని, ఆ నోటీసులకు సదరు అభ్యర్థులు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఈనెల 18, 22,26 తేదీల్లో అభ్యర్థుల వ్యయ పరిశీలన ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ నోడల్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఏ ఈ ఓ లు, వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గ అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు అభ్యర్థుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలి : డీబీఎఫ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో 2023 అసెంబ్లీ ఎన్నికల డీబీఎఫ్ దళిత్ మేనిఫెస్టోను పకడ్బందీగా అమలు చేయాలని, డీబీఎఫ్ అధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను చుంచు రాజేందర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా సరైన విధంగా ఓటు వేసి అవినీతిని అంతమొందించే దిశగా ప్రతిఓటరు అడుగులు వేయాలన్నారు. రాష్ట్రంలో దళితులపై కొనసాగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితుల సంక్షేమం, సమగ్ర అభివద్ధి, రక్షణకై హామీలు ఇవ్వాలన్నారు. దళిత బందును పది లక్షల నుండి ఇరవై లక్షలకు పెంచాలన్నారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు అవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా అమలు చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చబోమని పార్టీలు హామీలు ఇవ్వాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలుకు ఉద్యమించాలన్నారు. ప్రైవేటురంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. డిసెంబరు 4న నిర్వహించే ఛలో డిల్లీ కార్యక్రమంలో వేలాది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర మ హిళ కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, రాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గరిగే మురళి సతీమణి పద్మావతి శుక్రవారం అనారోగ్యంతో మతి చెందింది. మృతి విషయం తెలిసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఎన్నికల ప్రచారాన్ని వదులుకొని బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే 56వ డివిజన్ కార్పోరేటర్ సిరంగి సునీల్‌కుమార్‌తో కలిసి ఇదే డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కందుకూరు మహేందర్ సోదరుడు రాజు అనారోగ్యంతో మృతి చెందగా రాజు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, నాయకులు వీసం సురెందర్‌రెడ్డి, బోడ యుగందర్, ఇమ్మడి రాజేందర్, బొక్క కుమార్, పోతరాజు ప్రభాకర్, మాటేటి కుమారస్వామి, జిర్ర అనిల్, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలున్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-శాయంపేట

తాటిచెట్టుపై కల్లుగీస్తూ ప్రమాదవశాత్తు జారిపడడంతో గీత కార్మికుడికి గాయాలయ్యాయి. మండలంలోని పత్తిపాకకు చెందిన తడుక కుమారస్వామి రోజు మాదిరిగానే తాటిచెట్టుపై కల్లు తీస్తుండగా మోకు జారి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో గమనించిన తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారమందించి చికిత్స నిమిత్తం పరకాలకు తరలించారు. పత్తిపాక గీతకార్మిక సంఘం అధ్యక్షులు మాచర్ల బాలకిషన్, ఉపాధ్యక్షులు తడక సదానందం సందర్శించి కుమారస్వామిని పరామర్శించారు.

శభాష్ పోలీస్ నాగరాజు

- ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్
- అభినందించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపి



నవతెలంగాణ-హసన్‌పర్తి

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగాపూర్‌కు చెందిన చేకోటి ఆంజనేయులు (40) మొబైల్ షాప్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఆంజనేయులు ఆర్థిక పరమైన సమస్యలతో మనస్థాపం చెంది గురువారం రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో ఎల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్య యత్నానికి పాల్పడేందుకు సిద్ధపడ్డాడు. స్థానికులు అతడి పరిస్థితిని గమనించి 100 డయల్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి బీట్‌లో ఉన్న కానిస్టేబుల్ నాగరాజును అప్రమత్తం చేసి ఘటనా స్థలానికి పంపించగా అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకొని ఆంజనేయులు ఉన్న లోకేషన్‌ను గుర్తించి క్షణాల్లో ఆత్మహత్యా యత్నానికి పాల్పడేందుకు సిద్ధపడ్డ ఆంజనేయులును రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వ్యక్తిని కాపాడుటలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన పోలీసు నాగరాజును ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, తోటి సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

కేసీఆర్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కూతురు గండ్ర ప్రియాంక రెడ్డి అన్నారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కోడలు గండ్ర వైశాలిని రెడ్డితో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఎమ్మెల్యే గండ్ర హయాంలోనే శాయంపేట మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రతి నిరుపేద ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని మాయమాటలు చెప్పిన నమ్మద్దని, అభివద్ధి ప్రదాతను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివద్ధి శూన్యమన్నారు. ఆదాని, అంబానీలకే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధానమంత్రి మోడీ కట్టబె డుతున్నాడని విమర్శించారు. ప్రజలు కూడా కాంగ్రెస్, బిజెపి పార్టీలను విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. సార్వత్రికఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్రని గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుప తిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మోహిబోద్దీన్, ఎంపిటిసిలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, నాయకులు కిరణ్, మల్లయ్య, తిరుపతి, విజయ్, నరేష్, రవీందర్, సదానందం, రమేష్, అశోక్, రామ్మూర్తి, రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తి బొత్తలకుంట నాగమయ్య దేవాలయంలో శుక్రవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ వీసం పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో నాగమయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణంలో నాగమయ్య భక్తులు వరాలు పట్టి కోరిన కోర్కెలు తీర్చమని వరం పట్టారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆలయాన్ని సందర్శించి నాగమయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపెల్లి కుమారస్వామి, హసన్‌పర్తి నాగమయ్య దేవాలయంలో కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, పాపిరెడ్డి పటేల్, తాళ్లపెల్లి కుమారస్వామి, వీసంసురేందర్‌రెడ్డి, పావుశెట్టి శ్రీధర్, కందుకూరి చంద్రమోహన్, తోట సంపత్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని తహరాపూర్ గ్రామంలోని నాగేంద్ర స్వామి ఆలయంలో నాగులచవిత పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పుట్టను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పెద్దకోడపాక రాజరాజేశ్వర స్వామి ఆలయంలో, శాయంపేటలోని శివ మార్కండేయ, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ ఆవరణలోని నాగేంద్రస్వామి ఆలయాలలో శుక్రవారం నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ, మార్త రాజకుమార్, ఆరుట్ల కష్ణమాచార్యులు రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలుపోసి చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని ఆలయాల్లో నాగులచవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రీ మూలవిరాటు నాగేంద్రస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో పుట్ట వద్ద పూజలు చేశారు. అలాగే పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో, తోపనపల్లిలో పుట్ట వద్ద, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

గీసుగొండ : మండలంలోని ఊకల్‌లో గల సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నాగుల చవితి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నా రు. ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు నాగదేవునికి అభిషేకాలు చేసి నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ నాగుల చవితిని పురస్కరించుకొని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి నాగేంద్ర స్వామి దర్శించుకుని పుట్టలో పాలు పోసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలధారణ వేసిన స్వాములు బాల కావలితో ఆలయం తిరుగుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి వలసల వెల్లువ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మార్క అరుణ కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు పైల్ల రాజయ్య, ముల్కనూర్ నరసయ్య శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్యక ర్తలందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గండ్ర భూపాల్ రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మోహిబోద్దీన్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అరూరి గెలిపించాలని కోరుతూ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను లక్ష మెజారిటీ కోట్లతో గెలిపించాలని కోరుతూ వర్ధన్నపేట మున్సిపల్ రెండవ డివిజన్ కౌన్సిలర్ తోటకూరి రాజమణి మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం నాగుల చవితి పురస్కరించుకొని వర్ధన్నపేట శివాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కౌన్సిలర్ తోటకూరి రాజామణి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కషి చేస్తున్న ఆరూరి రమేష్ ను రాష్ట్రంలోనే అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పదాలకు పథకాలు అందే విధంగా కషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు.

ప్రజలు అన్నా అంటే నీ వెన్న అంటే ఉండి నియోజకవర్గం అభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పనిచేస్తున్న రమేష్‌ను ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల నాయకులు ఆచరణకు సాధ్యం కానీ హామీలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కావాలో మాయమాటలతో బురిడీ కొట్టించే ఇతర పార్టీల నాయకులు కావాలో ఆలోచించి ఓటు వేయాలని కౌన్సిలర్ తోటకూరి రాజమణి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.